నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 17, ఏప్రిల్ 2023 16 పేజీలు







## తెలంగాణలో బిజెపికి కాంగ్రెస్ బి టీమ్

### మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

కోదాడ రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బిజెపికి బి టీమ్‌గా పనిచేస్తుందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ వారసుడిగా రాహుల్‌గాంధీని లోక్‌సభ నుండి వెలివేసి అక్రమంగా ఇంటిని

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 32



## అనుమతులు నిల్ అమ్మకాలు ఫుల్



రియల్ అక్రమ వ్యాపారుల దందా.. చోద్యం చూస్తున్న అధికారులు

**మిర్యాలగూడ రూరల్, ప్రభాతవార్త :**

అభివృద్ధి పరిచిన వెంచర్లు అంటూ ..ఆకర్షణీయమైన బ్రోచర్లతో అమాయకులకు గాలం వేస్తూ ఎలాంటి అనుమతులూ లేకున్నా.. వినియోగదారులను నమ్మించి డబ్బులు దండుకుంటున్న రియల్ వ్యాపారుల అక్రమ దందా మిర్యాలగూడ మండల కేంద్రంగా యథేచ్ఛగా కొనసాగుతోంది.


2 లో..






## అధికారుల కనుసన్నల్లో.. అనధికార దుకాణాలు

### టెండర్‌లు లేకుండానే పర్మిషన్‌లు

### స్వామివారి ఆదాయానికి గండి

ప్రభాతవార్త, యాదగిరిగుట్ట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఎలాంటి టెండర్ వేసినా పేపర్ నోటిఫికేషన్ ద్వారా వేసి ఆ తర్వాత సీల్ టెండర్ ద్వారా లేదా ఓపెన్ యాక్షన్ ద్వారా షాపులు కేటాయించడం ఆనవాయితీగా వస్తుంది.

ప్రస్తుతం యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏ టెండర్ నిర్వహించినా కోట్లలో ఆదాయం దేవస్థానానికి చేకూరుతుంది. కొండ కింద పార్కింగ్ టెండర్ రెండు రోడ్ల పైన, కొండపైన లగేజ్ భద్రపరచు స్థలం రెండు కోట్లపైన


2లో..





## ప్రశాంతంగా బిఎల్‌వి సెట్

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17 కేంద్రాలు

### 5152 మంది విద్యార్థులు హాజరు

### పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్‌సీవో

నడిగూడెం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2022-23 విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలలో 6-9వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల నిమిత్తం బ్యాక్‌లాగ్ వేకన్సీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023(బిఎల్‌వి సెట్ 2023)ను ఆదివారం నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17 కేంద్రాల్లో బిఎల్‌వి సెట్ ప్రశాంతంగా జరిగింది. కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటలకే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. విద్యార్థులను తనిఖీ చేసి కేంద్రాల్లోకి పంపారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఓఎంఆర్ పద్ధతిపై ప్రవేశ


2లో...






2లో...


వ్యక్తిగత గార్డెన్ అభివృద్ధిలో జిల్లా కలెక్టర్‌కు

## మొదటి బహుమతి

### మంత్రి చేతుల మీదుగా ట్రోఫిని అందుకున్న కలెక్టర్

భువనగిరి ప్రభాతవార్త

వ్యక్తిగత గార్డెన్ అభివృద్ధి విభాగంలో రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖల మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మొదటి బహుమతిగా ట్రోఫీ అందుకున్నారు. శనివారం రాత్రి హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో రాష్ట్ర ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జరిగిన గార్డెన్ ఫెస్టివల్




## అందరికీ వైద్యం అందేలా అడుగులేస్తున్న ఆయుష్మాన్


16లో...




2లో...


## నిప్పుతో పెనుముప్పు

### పెరుగుతున్న ఎండలు

### అప్రమత్తంగా లేకుండా అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం

### ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త

ప్రచండ భానుడు ప్రతాపం చూపుతున్నాడు. ఎండలు మరింత ముదిరే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ పరిశోధన కేంద్రం వారు హెచ్చరిస్తున్నారు. వేసవి వచ్చిందంటే చాలు అగ్ని ప్రమాదాల భయం తప్పడం లేదు. వేసవి కాలంలో రోజూ ఏదో ఒక ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో బోద కొట్టాల్లో ఎక్కువ మంది మంది నివాసాలు ఉండే వారు., ప్రస్తుతం మిద్దెలు,

## అనుమతులు నిల్..అమ్మకాలు ఫుల్

**(మొదటి పేజీ తరువాయి..)**

మిర్యాలగూడ మండలం కిష్టాపురం శివారులోని 40 ఎకరాల భూమిని కొనుగోలు చేసిన ఓ సంస్థ 30 ఎకరాలకే తాత్కాలి లేవుట్ అనుమతులు పొందింది. వెంచర్ ఏర్పాట్లలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అయా వెంచర్లలో కనీస మౌలిక వసతులు కల్పించకుండానే ప్లాట్ల విక్రయాలకు తెరలేపారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వెంచర్ సమీపంలోని పొలాల రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రహరీగోడ ఏర్పాటు చేయడంతో చుట్టు ప్రక్కల రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ నిర్వాహకులు రాజకీయ అండతో వారిని బెదిరిస్తున్నట్లు సమాచారం. నిబంధనల మేరకు లే అవుట్ ప్రతిపాదనలు జరిపి నిబంధనల మేరకు రేరా అనుమతులు పొందాల్సి ఉన్నప్పటికీ బోచర్లపై టిఎల్‌పి నెంబర్ చూపుతూ అధిక ధరలకు ప్లాట్లు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.డిటిసిపి అనుమతుల్లో భాగంగా నిర్దేశిత వెంచర్లలో పదిశాతం భూమిని అభివృద్ధి చేసి గ్రామపంచాయతీకి అప్పగించడంతో పాటు అయా వెంచర్లలో శాశ్వత ప్రాతిపదికన, అంతర్గత రహదారులు, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, పార్కింగ్, తాగునీటి సౌకర్యం తదితర మౌళిక వసతులు కల్పించిన తర్వాతనే ప్లాట్లు విక్రయించాల్సి ఉన్నప్పటికీ సదరు సంస్థ నిర్వాహకులు రాజకీయపార్టీ అండతో అధికారులను బెదిరించి ప్రజలను నమ్మించేందుకు అక్రమమార్గంలో మధ్యవర్తుల ద్వారా ప్లాట్లను విక్రయిస్తున్నారని, మౌలిక వసతులు, అనుమతులపై ప్రశ్నించిన వారిని తాయిలాలు ఇచ్చి ప్రసంన చేసుకోవడంతో పాటు ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నట్లు పలువురు



పేర్కొన్నారు. డ్రీమ్‌సీటి సంస్థ వెంచర్లపై సంబంధిత పంచాయతీ కార్యదర్శి మందుల జానకీరాములును వివరణ అడగగా వెంచర్ ఏర్పాటు చేస్తున్న స్థలంలో ప్లాట్ల సంఖ్య, విస్తీర్ణాన్ని పట్టి నివాస గృహాల మధ్య సరైన గాలి, వెలుతు ఉండడంతో పాటు చిన్నలకు, పెద్దలకు వేర్వేరుగా ఆట స్థలాలు, పార్కులు నిర్మించాలన్నారు. అదే విధంగా హైవే వెంట నిర్మించే వెంచర్లలో రోడ్డు సేఫ్టీ నిబంధనలు అమలు చేయాలని, పైన పేర్కొన నిబంధణలు అన్ని పూర్తి చేసినట్లు సంస్థ యాజమాన్యం స్వయం దృవీకరణతో కూడిన అంగీకారపత్రాన్ని కొనుగోలుదారులకు చూపాలన్నారు. ఎలాంటి అదారాలు చూపించలేదని, వెంచర్ల ఏర్పాటుపై ఉన్నతాధికారుల అదేశాల మేరకు వ్యవహరిస్తానన్నారు.

## ప్రశాంతంగా బిఎల్‌వి సెట్

**(మొదటి పేజీ తరువాయి..)**

పరీక్ష నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 17 కేంద్రాల్లో 6 నుండి 9వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల కోసం నిర్వహించిన బిఎల్‌వి సెట్‌కు 8415 మంది హాజరు కావాల్సి ఉండగా 5152 మంది పరీక్షకు హాజరైనట్లు నల్లగొండ రీజియన్ సమన్వయ అధికారిణి హెచ్. అరుణకుమారి తెలిపారు. నల్లగొ ండ జిల్లాలోని 10 కే ంద్రాల్లో 6వ తరగతిలో ప్రవేశానికి గాను 1577 మంది హాజరు కావాల్సి ఉండగా 1268 మంది హాజర్యయారు. 7వ తరగతిలో 1366 మందికి గాను 1163 మంది హాజరయ్యారు. 8వ తరగతిలో ప్రవేశానికి గాను 1112 మంది హాజరు కావాల్సి ఉండగా 1001 మంది హాజరయ్యారు. 9వ తరగతిలో 933 మందికి గాను 836 మంది పరీక్షకు హాజరయ్యారు. 10 కేంద్రాల్లో 6 నుండి 9వ తరగతి వరకు 4988 మంది హాజరు కావాల్సి ఉండగా 4668 మంది హాజరైనట్లు ఆర్‌సీవో అరుణకుమారి తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో 6వ తరగతిలో ప్రవేశానికి 823 మంది హాజరు కావాల్సి ఉండగా 698 మంది హాజరయ్యారు. 7వ తరగతిలో 671 మందికి గాను 581 మంది, 8వ తరగతిలో 501కు గాను 441, 9వతరగతిలో 462కు గాను 400 మంది విదా ్యర్థులు హాజరయ్యారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు కేంద్రాల్లో 2457 మందికి గాను 1720 మంది విద్యార్థులు హాజరయ్యారు. యదాద్రి భువనగిరి జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాల్లో 6వ తరగతిలో ప్రవేశానికి గాను 306 మందికి 270 మంది, 7వ తరగతిలో 260కు 230 మంది, 8వ తరగతిలో 231 మందికి 189 మంది, 9వ తరగతిలో 173 మందికి 145 మంది విద్యార్థులు హాజరయ్యారు. యాదాద్రి జిల్లాలోని రెండు కేంద్రాల్లో 970 మందికి గాను 8345 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆర్‌సీవో అరుణకుమారి తెలిపారు. నడిగూడెం, సూర్యాపేటలో ఆమె పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్, మంచి నీటి సౌకర్యాన్ని కల్పించామన్నారు. ధరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు రెండు రోజులు ముందుగానే బిఎల్‌వి సెటకు హాజరు కావాలని ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ధరఖాస్తులు చేసుకునేటప్పుడు అందులో నమోదు చేసిన మొబైల్ నెంబర్లకు ఆయా కేంద్రాల్లోని ఉపాధ్యాయులు ఫోన్‌లు చేసి ఉదయం 10 గంటల వరకు పరీక్షా కే ంద్రాలకు హాజరు కావాలని సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. హాల్‌టిక్కెట్‌లను వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించామన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఉత్తర్వులు, నిబంధనలకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిఎల్‌వి సెట్‌ను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించామన్నారు.

## తెలంగాణలో బిజెపికి కాంగ్రెస్ బి టీమ్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖాళీ చేయిస్తే ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు సోయి లేకపోగా బిజెపిని అంటకాగి తిరుగుతున్నారని ఆయన విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్రంలో లీకేజీల పర్వానికి తెర లేపాయన్నారు. వాస్తవానికి దేశంలో నిరుద్యోగ శాతాన్ని పెంచి పోషించిందే బిజెపి, కాంగ్రెస్‌లని ఆయన దుయ్యబట్టారు. అటువంటి పార్టీలు నిరుద్యోగులకు వకాల్తా పుచ్చుకున్నట్లు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఆదివార ం కోదాడ నియోజకవర్గ పరిధిలో జరిగిన బిఆర్ఎస్‌ఖ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగాన్ని పెంచి పోషించిన బిజెపి, కాంగ్రెస్‌లు మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో 1,32,649 ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఏకకాలంలో 23 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించిన ఘనత ముమ్మాటికీ సీఎం కెసిఆర్‌దేనని ఆయన కొనియాడారు. మరో 90 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసి భర్తీ చేసే ప్రక్రియ మొదలు పెట్టగానే లీకేజీ కుట్రలకు తెర లేపి నిరుద్యోగులలో గందరగోళం సృష్టించారని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు శిక్షణా తరగతులు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. 2014 ఎన్నికలకు పూర్వం దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన మీద ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందన్నారు. తెలంగాణలో 1,32,694 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు అధికారకంగా గణాంకాలు వెల్లడిస్తున్నామన్నారు. అదే విధంగా మాతో పాటు బిజెపి అధికారంలోకి వచ్చిన ఉత్తరప్రదేశ్‌లో కనీసం పది వేల మందికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆయన బిజెపి నేతలను నిలదీశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అంటేనే నిప్పుకణిక అని ముట్టుకోవడం కాదు జోలికి వస్తేనే భస్మం అవుతారని మంత్రి జగదీష్‌రెడ్డి కాంగ్రెస్, బిజెపి నేతలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, గాదరి కిషోర్‌కుమార్, శానంపూడి సైదిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇంచార్జి మెట్టు శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

**పాలకుర్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ హైదరాబాద్‌లోని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. రజక వృత్తిదారుల సంఘం 250యూనిట్ల అందించామని మోడ్రన్ దోబిగాట్స్ అన్ని జిల్లాలో మున్సిపల్ కేంద్రాలలో నిర్మిస్తున్నామని, మరిన్ని సంక్షేమ పథకాలు రజకులకు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నరేష్, ఆశయ్య, ఏదునూరి మదార్, ఉపేందర్, భూమరంగయ్య, లొంక ఐలయ్య, రమేష్, మల్లేశ్, కొండయ్య, కొమురయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల కనుసన్నల్లో అనధికారిక దుకాణాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పోయిన విషయం తెలిసిందే. కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత మండపం ముందు పూలు, పండ్లు అమ్ముకునే దుకాణం టెండర్లు ఒక నెలకు గాను 80వేల రూపాయలు పోయిందంటే అతిశయోక్తి కాదు. దీని మూలం గా దేవస్థానం అన్ని టెండర్ రూపంలో వేసి దేవస్థాన ఖజానా నింపు కుంటున్న విషయం తెలిసిందే. అయితే కొండ కింద గుండం దగ్గర కళ్యాణ కట్ట ముందు ఒక బొమ్మల షాపు ఎలాంటి పేపర్ నోటిఫికేషన్ టెండర్ లేకుండా నిర్వహిస్తుండడం గమనార్హం. ఈ షాపునకు సంబంధించి టెంపు ల్‌లో పనిచేసే ఈఓ ర్యాంక్ తర్వాత వారు గుట్టుచప్పుడు కాకుండా షాపు నిర్వహించుకోవడానికి నెలకు రూ .50వేల చొప్పున తీసుకుంటున్నారని విని కిడి. అసలు షాపుటెండర్ ద్వారా వచ్చిందా లేదా ఎవరి ద్వారా వచ్చిందని తేల్చాల్సిన ఆలయ ఈఓ కూడా సైలెంట్‌గా ఉండడం వెనుక అర్థం ఏంటని అనుకుంటున్నారు ప్రజలు. ఈఓ స్థాయి అధికారులు అధికారులు వారికి ఇష్టం వచ్చినట్లుగా ఇలా షాపులు నడిపించుకో అని పర్మిషన్ ఇచ్చి దేవస్థానం ఆదాయానికి గండి కొడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

## నిప్పుతో పెనుముప్పు

**(మొదటి పేజీ తరువాయి..)**

భవనాల్లో నివాసం ఉంటున్నా అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వేసవి కాలం కావడంతో నీటి సమస్య కూడా కొన్ని ప్రాంతాల్లో తీవ్రంగా ఉంటుంది. కొంత మంది వ్యాపారులు, అపార్టుమెంట్ నిర్వా హకు లు, స్కూళ్లు, ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో అగ్నిమాపక పరికరాలు లేకుండా భవనాల నిర్మాణాలు చేపట్టారు. అధికారుల సూచనలు పాటిస్తూ అగ్ని ప్రమాదాలు నివారించవచ్చు. ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు జిల్లాలోఅగ్నిమాపక వారోత్స వాల నిర్వహణకు అధికారులు సంసిద్ధమయ్యారు.

**వారోత్స వాలు ఎందుకు?**

1944, ఏప్రిల్ 14న ముంబై ఓడరేవులోని నౌకలో భారీ మంటలు చెలరేగి 336 మంది ప్రయాణీకులతో పాటు 66 మంది అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన సిబ్బంది జ్ఞాపకార్థం ఏటా ఏప్రిల్ 14 నుండి అగ్నిమాపక వారోత ్సవాలు నిర్వహిస్తున్నారు. వారం రోజుల పాటు అధికారులు, విద్యార్థులు, వ్యాపారులు, ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించనున్నారు. అగ్నిమాపక పరికరాల పనితీరును వివరించడంతో పాటు వాటి తీరును కూడా ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సందేశ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్నారు.

**ఈ జాగ్రత్తలు పాటించాలి:**

వంటింటిలోకి వెలుతురు వచ్చేలా ఏర్పాటు చేసుకోవాలి. దీని వల్ల గ్యాస్ లీకైనా ఎలాంటి ప్రమాదం ఉండదు. ఎల్‌పిజి వాడకం పూర్తి అయిన వెంటనే రెగ్యులేటర్, వాల్ ఆఫ్ చేయాలి. వంట గదిలో కిరోసిన్, పెట్రోల్ అదనపు సిలిండర్ ఉంచరాదు.

**మండుతున్న కిరోసిన్ స్టవ్‌లో కిరోసిన్ పోయకూడదు. చిన్న పిల్లలకు దగ్గరగా అగ్గిపెట్టెలు, మండే వస్తువులు ఉంచరాదు.**

వంట నూనె మండినప్పుడు దానిపై గోధుమ పిండి కానీ, రాగిపిండి, వంట సోడా చల్లితే మంచిది. ఎక్కువ రోజులు ఊర్లకు వెళ్లేటప్పుడు ఎలక్ట్రిక్ మెయిన్ ఆఫ్ చేయాలి. ఎలక్ట్రిక్ వైర్లు, స్విచ్ బోర్డులు ఐఎస్ఐ మార్కు ఉన్న వాటిని వాడుకోవాలి. వంటింటిలోని వస్తువులను అల్మారాలో, సెల్ఫ్‌లో సక్రమంగా ఉంచాలి. గ్రామీణ ప్రాంతాల్లో గడ్డి వాములు, నివాస గృహాల వద్ద కాకుండా దూరంగా ఉంచాలి. గుడిసె గుడిసెకు దూరం పాటించాలి.

**ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నాం: సందీశ్‌కుమార్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి**

ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగితే ఫైర్ సిబ్బ ందికి సమాచారం ఇచ్చా రంటే నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తెసా ం. ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా తగిన చర్యలు చేపడతాం. ప్రజలు కూడా నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చు. అగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా వారం రోజుల పాటు అన్ని వర్గాల ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడంతో పాటు మంటలు ఎలా అదుపులోకి తేవాలన్న విషయంపై డెమో చేసి చూపిస్తాం.

## కలెక్టర్‌కు మొదటి బహుమతి

**(మొదటి పేజీ తరువాయి..)**

2023 కార్యక్రమంలో ఆమె ఈ ట్రోఫీ అందుకున్నారు. జిల్లా కలెక్టర్ నివాసంలో పర్యావరణ రహితంగా, సేంద్రియ పద్ధతిలో సుందరీకరణతో గార్డెనింగ్, టెర్రస్ గార్డెనింగ్, కిచెన్ గార్డెనింగ్ వివిధ రకాల పూల మొక్కల పెంపకం నిర్వహించడం పట్ల వారు పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల కమిషనర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు కలెక్టర్‌ను అభినందించారు.

# కల్లుగీత కార్మిక సంఘం జెండాలు ఊరురా ఎగరాలి: బెల్లంకొండ వెంకటేశ్వర్లు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు అబ్బగాని కాశయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మిక సంగం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆదివారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు విచ్చేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం 65 సంవత్సరాలు పురస్కరించుకొని ప్రతి ఊరులో సంఘం జెండా గద్దెలు నిర్మించి జెండాలు ఎగరవేయాలని అన్నారు. 65 సంవత్సరాల ప్రస్తానంలో కల్లు గీత కార్మిక సంఘం గీత కార్మికుల కోసం అలుపెరగని



పోరాటాలు చేసి సాధించిన విజయాలను అందరికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. చెట్ల పెంపకానికి ప్రభుత్వం ప్రతి గ్రామానికి 5 ఎకరాల భూమి కొని ఇవ్వాలని నిరుద్యోగి యువకులకు ఉపాది కల్పించుటకు నీరా ప్రాజెక్టులు నెలకొల్పి తాటి ఈత ఉత్పతులను ప్రోత్స హించాలని కోరారు. గీత కార్మికులకు పెన్షన్ 5000 ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సంఘం మండల అధ్యక్షులు పొడి శెట్టి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బోడ సైదులు, బోడ పరశురాములు, యల్కా సైదులు, పందిరి సైదులు, తండు వీరయ్య, తండు చిన్న సైదులు, తండు పెద్ద సైదులు, జానకిరాములు, వెంకటయ్య, మైసయ్య, లింగయ్య, నక్క సైదులు, బొడ్డు వెంకన్న, అబ్బగాని సరిత తండు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కో హటావో దేశ్ కో బచావో

**తుంగతుర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతతత్వ విధానాలతో రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి వెల్లంల యాదగిరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటికి సీపీఐ ప్రచారంలో భాగంగా మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ హటావో దేశ్ కో బచావో అనే నినాదంతో సీపీఐ ఇంటింటికి ప్రచార యాత్రలో భాగంగా ప్రజల ముందుకు ఈ నినాదాన్ని తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలు కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కార్పొరేట్ తొత్తులుగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీని ఇంటికి సాగు పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సమగ్ర అభివృద్ధి కోసం పాలకులు పాటుపడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం



జిల్లా గౌరవాధ్యక్షులు మాజీ జెడ్‌పీటీసీ మురగుండ్ల లక్ష్మయ్య, ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ న్యాయవాది రాజారామ్, సీపీఐ మండల నాయకులు పాల్వాయి పున్నయ్య, ఎండీ ఇక్బాల్, శ్రీకాంత్, షహీదా, సోమయ్య, బిక్షం, ఆంద్రయ, ప్రజానాట్యమండలి కళాకారులు జంపాల మల్లయ్య, బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలి

**ఆలేరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలో రేపు జరిగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఇఫ్తార్ విందు విజయవంతం చేయాలని మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండీ ఫయాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పాల కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ రేపు స్తానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో సాయంత్రం 6 గంటలకు జరిగే ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారని ముఖ్యఅతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదరులందరూ ఇఫ్తార్ విందును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేడే కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**తుంగతుర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంతో పాటు పేద ముస్లింలకు రంజాన్ దస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్తానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు.

# రైతులను రాజుగా చూస్తున్న కేసీఆర్

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 16 ప్రభాతవార్త**



దేశానికే వెన్నెముకగా ఉండాల్సిన రైతన్నలకు ఎప్పటిరకు ఏ ప్రభుత్వం ఇవ్వనటువంటి ప్రాధాన్యతనిస్తూ వారికి రైతు బంధు రైతు భీమా వంటి పథకాలతో పాటు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీ ఎరువులను అందించి వారిని రాజులుగా చూస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో అని నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని నెమ్మాని , శాపల్లి, నక్కలపల్లి, పల్లెపహాడ్, అక్కెనపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు గంట్ల నర్సిరెడ్డి, కర్నాటి ఉపేందర్, ఈద మాధవి నర్సింహ్మా, రాంచంద్రారెడ్డి, చంద్రశేఖర్, ఎంపిటిసిలు కనుకు అంజయ్య, కల్మకోలను లక్ష్మమ్మ మోహన్ రెడ్డి, చిరబోయిన సావిత్రి కుమారస్వామి, మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, ఏపిఎం శ్రీనివాస్, ఐకెపి సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ పాల సొసైటీ పాలకవర్గం సమస్యలను పరిష్కరించాలి

**ఆలేరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ కృష్ణ పాల సొసైటీ పాలకవర్గం పాల సొసైటీ సమస్యను పరిష్కరించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఆదివారం యాదగిరిగుట్ట గొంగిడి నిలయంలో గొంగిడి దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి సంబిరెడ్డి, డైరెక్టర్లు జల్లి నరసింహులు, మొరిగాడి అశోక్, గాండ్ల చంద్రయ్య, మొరిగాడి వందన, దూడల సురేష్, సిద్దిరాములు, బలరాం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మల్లేష్, వెంకటేష్, ఆడేపు బాలస్వామి, పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి

**తిప్పర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**



మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని మసీద్‌లో ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ముస్లిం నిరుపేద కుటుంబాలకు షాదీ ఇతర కార్యక్రమాలకు రూ. 15లక్షల సాయంతో హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సాధికార అభివృద్ధికి రూ. 20లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో ఉన్న ముస్లింలతో పాటు ముస్లిం పవిత్ర రంజాన్ సందర్భంగా ఉచితంగా దుస్తులు అందజేయడంతో పాటు వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ముస్లింలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ ఇమామ్‌బాబు, జెడ్పి ఫ్లోర్ లీడర్‌పాశంరామ్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, తాహశీల్దార్ కృష్ణయ్య, మండల కో ఆప్షన్ మహ్మద్ సోహేల్, బాబర్, పాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సర్పంచులు రమేష్, ఎస్.కె. మోహిజు, రంజాన్, లోడంగి గోవర్ధన్, కందుల లక్ష్మయ్య, కొమ్ముగిరి వనపర్తి నాగేశ్వర్‌రావు, దాసరి రవీందర్, ఎస్కె పాషా, కే.హాలీ, వివిధ గ్రామాల ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**



రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, ఆదివారం మండల కేంద్రంలోని మజీద్‌లో 50 మంది ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ముస్లిం పవిత్ర మాసం రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులకు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందజేత

**నాగారం 16 ప్రభాతవార్త**



నాగారం మండల కేంద్రానికి చెందిన బొబ్బలి శివకుమార్ శనివారం ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆదివారం ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మృతుని కుటుంబానికి కార్యకర్తల ద్వారా ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, ఎంపి పిఆర్ఓ సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోమన్న, వెంకటభిక్షం, కడారి సోమయ్య, జాజుల వీరయ్య, ప్రతాప్, నాగరాజు, సాయికుమార్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ చేయాలి

*శాలిగౌరారం 16 ప్రభాతవార్త*



ప్రభుత్వం గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ చేయాలని నల్లగొండ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు రమేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మొదటి విడత గొర్రెల పంపిణీలో ఆరోగ్యం లేని గొర్రెలను పంపిణీ చేయడం వలన నష్టపోవడం జరిగిందని అన్నారు. రెండో విడత నగదు బదిలీ చేయడం వలన గొల్ల కురుమలు మంచి నాణ్యమైన గొర్రెలను కొనుగోలు చేయడానికి అవకాశం ఉందన్నారు. రెండో విడత పంపిణీలు మధ్య దళారీలు ఆంధ్రాకు చెందిన వ్యక్తికి అప్పగించడం వలన వేరే ప్రాంతం గొర్రెలను అతను ఇప్పించుట వలన అక్కడ ప్రాంతపు గొర్రెలు ఈ ప్రాంతం యొక్క వాతావరణాన్ని తట్టుకోలేక మరణించే అవకాశాలు ఉన్నవి దాని వలన గొల్ల కురుమలు నష్టపోయే ప్రమాదం ఉంది. నగదు బదిలీ చేయడం వలన ఏ ప్రాంతానికి సంబంధించిన గొర్రె కాపరులు ఆ ప్రాంతంలోని కొనుగోలు చేసి లబ్ధి పొందే అవకాశం ఉందని ప్రభుత్వం స్పందించి గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలగా వీరయ్య, గౌర శ్రీను, జోగు మల్లయ్య, నోముల బీరప్ప, గౌర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*శాలిగౌరారం 16 ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిత్తలూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో మన రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం రైతుల నుండి రైతు పండించిన ధాన్యాన్ని కొనము అని చెప్పిన మన ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్వయాన రైతు కాబట్టి తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులు శుభ్రం చేసి తాలు, పొల్లు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. అంతకుముందు ఎన్.జి. కొత్తపల్లి గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరు తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాదారం గ్రామంలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిత గోని వెంకన్నగౌడ్, ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, డిఆర్‌డి ఏపిడి కాలందిని, పిఏసిఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్విని, ఎంపిటిసి దాసరి ప్రమీల, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ చామల మహేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ శేఖర్‌బాబు, కట్ట వెంకట్‌రెడ్డి, నూకల కిరణ్‌కుమార్ యాదవ్, మాదారం సర్పంచ్ చంద్రమాళి, ఏపిఎం జానకి, మండల వ్యవసాయ అధికారిణి సౌమ్య శృతి, మామిడి సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఆన్‌లైన్ యాప్‌ల మోసాల బారిన పడకుండా అన్ని రకాలుగా జాగ్రత్తలు పాటించాలని టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో వివేకానందనగర్‌లో దొంగతనాలు, సైబర్ నేరాలు, సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత తదితర అంశాల పట్ల నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఇటవల కాలంలో రెచ్చిపోతున్నారని, అనేక రకాలుగా మెసేజ్‌ల రూపంలో లింక్‌లు పంపిస్తూ మోసాలకు పాల్పడుతూ ఆ లింక్ క్లిక్ చేస్తే ఖాతా మొత్తాలను ఖాళీ చేస్తున్నారని అందువల్ల అపరిచితుల లింకులు క్లిక్ చేసి మోసపోవద్దని సూచించారు. అదే సమయంలో అధిక వడ్డీలు ఆశలు చూపించి పెట్టిన పెట్టుబడి రెట్టింపు మొత్తాన్ని ఇస్తామని ఆశ చూపే ఆన్‌లైన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయి అనేక మంది సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వరరావు, కాలనీవాసులు, టూటౌన్ సిబ్బంది మహేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం సంతోషకరం

*శాలిగౌరారం 16 ప్రభాతవార్త*



నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమని శాలిగౌరారం జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి అన్నారు. ఆదివారం మండలం లోని చిత్తలూరు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజల కోసం కార్పోరేట్ స్థాయి వైద్యం దొరకడం అసాధ్యమైనటువంటి పరిస్థితులలో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సదుపాయాలు అంద జేస్తున్నటువంటి ఎన్‌హెచ్‌ఆర్‌సి మరియు రివైవ్ హాస్పటల్ వారిని అభినందించారు. డాక్టర్ సంపత్‌కుమార్ మరియు తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ ఐలవేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రివైవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నకిరేకల్ వారి సౌజన్యంతో ఈ కార్యక్రమ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మెన్ మోదిన్ పాష మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మానవులకు వారి యొక్క స్వేచ్ఛ జీవితానికి ఆటంకం జరిగితే వారి యొక్క హక్కులను పరిరక్షించడం కోసం అవినీతి రహిత సమాజం నిర్మించడం కోసం అహర్నిషలు కృషి చేస్తుందని తెలిపారు. రివైవ్‌హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ తమ హాస్పటల్ నందు పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు మంగదొడ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెన్నమల్ల అంజయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం చైర్మెన్ మాదాన స్వప్న, జనరల్ సెక్రటరీ గుండె జనార్ధన్, అడిషనల్ జనరల్ సెక్రటరీ సద్దాం హుస్సేన్, అసోషియేట్ కో ఆర్డినేటర్ మాచర్ల సైదులు, కార్య నిర్వహకులు జిల్లా కరుణాకర్, నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సోమనబోయిన వెంకన్న, సూర్యాపేట జిల్లా చైర్మెన్ బండ్ల రమేష్, కన్వీనర్ సి.హెచ్.బాబు, నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ బల్లెం యాదగిరి, శాలిగౌరారం మండల చైర్మెన్ అల్లే రాములు, చిత్తలూరు గ్రామ ఎంపిటిసి దాసరి ప్రమీల, గ్రామ సర్పంచ్ మామిడికాయల జయమ్మ, ఉప సర్పంచ్ బొమ్మగాని రజిత రవి, రివైవ్ హాస్పటల్ వైద్యులు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

*మునగాల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎంపిటిసి శ్రీనివాసరెడ్డిని ఆదివారం మాజీ ఎమ్మెలే ్య నలమాద పద్మావతిరెడ్డి పరామర్శించారు. ప్రజాప్రతినిధిపై దాడి చేసి గాయపర్చిన ఎస్ఐ లోకేష్‌పై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. ప్రజాప్రతినిధులపై పోలీసులు దాడి చేయడం అమానుషమన్నారు. ఆమె వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు మండవ చంద్రయ్య, కాలే సామేల్ ఉన్నారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*శాలిగౌరారం 16 ప్రభాతవార్త*



మండలంలోని తిరుమలైగూడెం, అడ్లూరు, మాదారం కలాన్‌లో ఆదివారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్వినితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యాసంగిలోని వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మెన్ చామల మహేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ గుజిలాల్ శేఖర్‌బాబు, ఎంపిటిసి జోగు సైదమ్మ శ్రీనివాస్, సర్పంచ్‌లు బట్ట హరిత వీరబాబు, గౌర వీరయ్య, బోడ నర్సయ్య, ఏఎంసి మార్కెట్ డైరెక్టర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు మరియు గౌరవ అతిథులు మామిడి సర్వయ్య, కట్ట వెంకట్‌రెడ్డి, షేక్ జహంగీర్, రైతులు, సంఘ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి గానున, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. జిలా ్లలోని 17 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించిన ప్రవేశ పరీక్షకు గాను 1790 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1363 మంది హాజరు కాగా 427 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదే విధంగా 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లకు గాను నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 1089 మంది హాజరు కావాల్సి ఉండగా 789 మంది హాజరు కాగా 300 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి తెలిపారు.

## తెలుగు నాటక రంగ దినోత్సవ శుభాకాంక్షలు

*మునగాల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల నాటక సమాజాల సమైక్య అధ్యక్షులు, గ్రామ వెలుగు నాట్యమండలి అధ్యక్షుడు పొనుగోటి రంగా మాట్లాడుతూ తెలుగు నాటక రంగాన్ని అభివృద్ధికి పయనించే విధంగా మన కళాకారులందరూ ఎంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలను, మూఢనమ్మకాలను ప్రజలకు తెలియజెప్పే కళారూపాలతో అద్భుతమైనటువంటి హాస్య సన్నివేశాలు, నీతిని భోధించే విజ్ఞానాన్ని పెంపొందించే కళారూపాలతో భవిష్యత్‌లో మనం పయనించడానికి మీరందరూ కూడా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే శానంపూడి

## - పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

నేరేడుచర్ల ఏప్రిల్ 16 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతు సిఎం కెసిఆర్ రైతులకు ఇబ్బందిలేకుండ ఏసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను యుద్ధప్రాతిపదకన ఏర్పాటుచేశారని తెలిపారు. మధ్య దళారులను నమ్మి మోసపోకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకుని మద్దతు ధర పొందాలని కోరారు. నియోజ కవర్గం అంతా ధాన్యం రాశులతో కళకళలాడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం పాత నేరుడుచర్లలో నూతనంగా నిర్మించనున్న ఈద్గా స్థలాన్ని పరిశీలించారు. బిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, మైనార్టీ నాయకులు ఖాదర్ ఇద్దరు ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకుని రాగా వారిని పరామర్శించారు. రాజీవ్‌నగర్‌లోని ఖబరస్తాన్ స్థలానికి ప్రహరీగోడ నిర్మాణపు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ ఛైర్మన్ చల్లా శ్రీలతరెడ్డి, ఎంపిపి లకుమళ్ల జ్యోతి, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ ఛైర్మన్ నాగండ్ల శ్రీధర్, రైతు సమన్వయసమితి మండల కోఆర్డినేటర్ కొణతం సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, తహసిల్దార్ సరిత, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మత్స్యసంఘం ఛైర్మన్ యామిని వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి లింగయ్య, పిఏసిఎస్ ఛైర్మన్‌లు అనంతు శ్రీనివాస్, శ్రీకాంత్, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, మార్కెట్ పిఏసిఎస్ డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే కమ్యునిస్టుల లక్ష్యం - గన్నా



నేరేడుచర్ల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

నిరంతరం ప్రజల పక్షంగా ఉంటు వారి సమస్యల పరిష్కారంకోసం పాటుపడటమే లక్ష్యంగా సిపిఐ పనిచేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. నేరేడుచర్ల మండలంలోని వివిధ పార్టీలకు చెందిన యువకులు ఆదివారం సిపిఐ పార్టీలో చేరిన సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కమ్యునిస్టు పార్టీ ఒక రాజకీయ స్వచ్ఛంద సేవాసంస్థని, సిపిఐ పార్టీలో చేరితే ఎలాంటి ప్రతిఫలాలు లేకుండా కేవలం పేద వర్గాలకు సేవ చేసేందు కు మాత్రమే ఈపార్టీ ఉపయోగపడుతుందని తెలిసినప్పటికి సిపిఐ పార్టీలోకి చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి నేరేడుచర్ల మండలం వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యల పట్ల ఎప్పటికప్పుడు సిపిఐ నాయకత్వం స్పందిస్తు వివిధ రూపాల్లో ఆందోళన చేయడం పట్ల, ప్రజాసమస్యల పరిష్కారం పట్ల సిపిఐ పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాల చిత్తశుద్ధి వల్ల అనేక గ్రామాల్లోని యువకులు స్వచ్ఛందంగానే సిపిఐలో చేరుతున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు అయినప్పటికి నేటికి ఉమ్మడి నేరేడుచర్లలో 90శాతం గ్రామాలకు బస్సు సౌకర్యంలేదని నేరేడుచర్లకు బైపాస్ రోడ్డు సౌకర్యం కావాలని ఎన్నిసార్లు విన్నవించిన పాలకులు పెడచెవినపెడుతున్నారని తెలిపారు. మండలంలోని విస్తారంగా ఉన్న మూసినదిని బేస్ చేసుకుని రిజర్వాయర్ నిర్మించాలని మండల కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, నూతనంగా ఏర్పడిన పాలకవీడు మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రత్యేక ప్రభుత్వ భవనాలను నిర్మించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, సిపిఐ నాయకులు రా వుల సత్యం, లక్ష్మీ, చిలకరాజు శ్రీను, ఊదర వెంకన్న, రేఖ, ఉపేందర్, గోరుగంతం శ్రీను, శ్రీరాములు, అంబటి బిక్షం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు సాధించాలి - ఎమ్మెల్యే శానంపూడి

నేరేడుచర్ల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కోరారు. నేరేడుచర్ల మండలం లోని చిల్లేపల్లి గ్రామంలో ఆదివారం ఆయన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రపంచం లోనే ఎక్కడలేనివిధంగా హైదరాబాద్ నడి బొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దళితులపై తనకున్న అభిమానాన్ని సిఎమ్ కెసిఆర్ చాటుకున్నారని తెలిపారు. గతంలో రాష్ట్రంలో పాలించిన పాలకులు దళి తులను ఒక ఓటు బ్యాంకుగానే చేశారని, కాని తెలంగాణ ఏర్పాటయిన అనంతరం సిఎం కెసిఆర్ దళితుల అభ్యున్నతికోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని, దేశంలో ఎక్కడలేనివిధంగా దళితబంధు ప్రవేశపెట్టి వారికి ఆర్థికభరోసా కల్పించారని తెలిపారు. మన రాష్ట్రంలోకి అడుగుపెట్టగానే అంబేద్కర్ విగ్రహం దర్శన మిస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్య క్రమంలో బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు చల్లా శ్రీలతరెడ్డి, అరిబండి సురేష్ బాబు, ఎంపిపి జ్యోతి, జడ్‌పిటిసి నర్సయ్య, మున్సిపల్ ఛైర్మన్ జయబాబు, మార్కెట్ కమిటి ఛైర్మన్ శ్రీధర్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ సత్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ ఛైర్మన్‌లు శ్రీను, శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి లింగయ్య, నాయకులు నారాయణరెడ్డి, రమేష్ బాబు, వెంకన్న, నాగార్జున, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా : పిల్లి రామరాజు

తిప్పర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:

నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తన వంతు సహకారం ఉంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్‌కెఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. ఆదివారం తిప్పర్తి మండలం మామిడాల గ్రామానికి చెందిన కొదడల లింగమ్మ అనారోగ్య సమస్యలతో మరణించారు. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించి వారికి ఎటువంటి సహాయం కావాలన్నా భవిష్యత్తులో చేస్తా అని హామీ ఇచ్చారు. అదే విధంగా మండలంలోని వజ్జూరు గ్రామంలో నీలకంఠ అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో దశదినకర్మ సందర్భంగా ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు జంతిక సాయిలు, వార్డు మెంబర్ కర్నాకర్, సురా వెంకన్న, లడ్డు లింగయ్య, ఏర్పుల లింగయ్య, చెరుకు చంద్రు, సిర్పు భిక్షం, శంకర్, వెంకటేశం, కుమ్మరి ఏలియా, నాని, కందుల రాంబాబు, డా. ఏళ్లేష్, నంద్యాల సందీప్, ఆవుల జానయ్య, వెంకన్న, నీలకంఠం, అయోధ్య, సిరికొండ రవి, బిక్షం మరియు పాల్గొన్నారు.



# బిఎల్‌వి పరీక్షకు 412 మంది విద్యార్థుల హాజరు


నడిగూడెం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 7వ తరగతిలో ప్రవేశానికి గాను మిగిలిపోయిన సీట్ల కోసం(బిఎల్‌వి సెట్ 2023) ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహించారు. 480 మంది విద్యార్థులను కేంద్రానికి కేటాయించగా 412 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 68 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటలకు విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు కల్పించారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్షా కేంద్రాన్ని నల్లగొండ రీజియన్ సమన్వయ అధికారిణి(ఆర్‌సీవో) హెచ్. అరుణకుమారి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ సైదులు, వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ, ఉపాధ్యాయులు రజిని, సిహెచ్. నాగరాజు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకు సర్వమత పెద్దల ఆశీర్వాదం

కోదాడ టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



కోదాడ పట్టణంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌లకు సర్వమత పెద్దలు ఆశీర్వదించారు. బిఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని కోదాడలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ రెండవసారి గెలుపొంది ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి ప్రజాప్రతినిధులుగా మరింత కాలం ప్రజలకు సేవలందించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. త్రిశక్తి శాంభవి పీఠం అధిపతి, దేవీ ఉపాసకులు, పట్టణ ప్రముఖ వేద పండితులు విష్ణుబొట్ల హరిప్రసాద్‌శర్మ, ఫాస్టర్స్ ఫెలోషిప్ నియోజకవర్గ కోఆర్డినేటర్ యేసయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్ ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఆశీర్వదించారు.

# బతుకమ్మలతో సమ్మేళనానికి తరలిన కౌన్సిలర్ కల్లూరి పద్మజ

కోదాడ రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



కోదాడ పట్టణంలో ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి 16వ వార్డు కౌన్సిలర్ కల్లూరి పద్మజ ఆధ్వర్యంలో బతుకమ్మ లను ఎత్తుకుని మహిళలు, బిఆర్ ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు ద్విచక్రవాహనంతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాగా కౌన్సిలర్ కల్లూరి పద్మజ అంతకు ముందు ర్యాలీని జెండా ఏపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక ్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఆత్మీయ సమ్మేళనంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని ఇదే ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈదుల కృష్ణయ్య, బుడిగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వరోగ నివారణకు సుదర్శన క్రియ



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)**

సుదర్శన క్రియ సర్వరోగ నివారిణి అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు గురూజి అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హ్యాపీనెస్, సుదర్శన క్రియ, యోగా, మెడిటేషన్, వేసవి శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. జ్ఞాన పద్ధతులను వివరించడమే కాకుండా హాజరైన వారితో సాధన చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితం ఆనందదాయకంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు సుదర్శన క్రియ ప్రతినిత్యం సాధన చేయాలన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ఒత్తిడిని పారదోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని, జీవశక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. ధ్యానం చేయడం వలన అనేక రకాల వ్యాధులను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. శ్వాసకు సంబంధించిన కొత్త విధానాల ద్వారా మనలోని ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని తెలిపారు. రవిశంకర్ గురూజి కనుగొన్న సుదర్శన క్రియను 186 దేశాలలో సాధన చేస్తున్నారని దీంతో మానసిక ఒత్తిడిని జయించి ఉల్లాసమైన జీవితాన్ని పొందుతున్నారన్నారు. దీన్ని విశ్వవ్యాప్తం చేయడానికి మనందరం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు కిషోర్, యోగా సాధకులు పొట్లపల్లి నర్సింహ, నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్, మైల సత్తయ్య, నారాయణ, రమేష్, నాగచారి, సత్తిరెడ్డి, చంద్రయ్య, యాదయ్య, ఆనగంటి లింగస్వామి, మోర ధనుంజయ, గుండెబోయిన నర్సింహ, మర్రి హరీష్‌రెడ్డి, కాటం సందీప్, సిద్ధగాని అశోక్, వెంకన్న, ఉయ్యాల లింగస్వామి, రావమళ్ల శ్రీనివాస్, మాదగోని లింగస్వామి, బెలిజ పరమేష్, పాకాల సత్యనారాయణ, సిలివేరు వెంకటేష్, నూతి విశ్వతేజ, ఈరటి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలి

**చిట్యాల, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రంను రైతు సంఘం, సిపిఎం మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వడగండ్ల వానకు వరి పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, చిర్రబోయిన గట్టయ్య, బొలుగూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)**




మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, ప్రజల సౌకర్యార్థం కెనరా బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మునుగోటి స్వామి, బత్తుల శ్రీను, ప్రవీణ్, కిరణ్, పాపయ్య, దినేష్, విఘ్నేష్, నాయకులు వెంకన్న, రమేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# భిక్షం మృతికి సిపిఎం నాయకుల నివాళి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)**

చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మిడిదొడ్డి భిక్షం అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ గ్రామంలోని భిక్షం నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీపై అభిమానంతో ఉంటూ యక్షగాన కళాకారుడిగా వివిధ కళారూపాలు ప్రదర్శించి అందరి మన్ననలు పొందారని ఆయన చేసిన



సేవలను కొనియాడారు. ఆయన మరణం సీపీఎం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన వెంట మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, గ్రామశాఖ కార్యదర్శి గునగంటి కృష్ణ, మాజీ సర్పంచ్ మేడి పాపయ్య, మాజీ ఎంపిటిసి ఏళ్ల రాంరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వెంకన్న, షాబుద్దీన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగులో రంజాన్ కిట్ల పంపిణీ

**బీబీనగర్, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)**



రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే దుస్తులను కొండమడుగు గ్రామంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్‌లు ముస్లీం కుటుంబ సభ్యులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.హఫీజ్, ఎండి.అ ఫ్రోజ్, అన్వర్, నసర్, టిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు ఎండి.మున్నా తదితరులున్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రాజు

**చౌటుప్పల్, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)**



చౌటుప్పల్ మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో ముమ్మురంగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 9, 17 వార్డుల్లో చేపట్టిన సిసి రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువలు, వివిధ అభివృద్ధి పనులను ఆయన ఆదివారం సందర్శించి పరిశీలించారు. పనులను వేగవంతంగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ హిమబిందు అరుణ్‌కుమార్, కాలనీ వాసులు వేముల నర్సింహ, చింతల ప్రభాకర్‌రెడ్డి, తుమ్మల ప్రభాకర్‌రెడ్డి, దేవరకొండ వీరాచారి, కళ్లెం రాములు, మలిగె బాలక్రిష్ణ, మల్లేశం, కృష్ణ తదితరులున్నారు.

# నారాయణపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

**సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)**

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం నారాయణపురంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ బుగ్గ రాములు ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ సామాజిక చైతన్య వైధిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి పాల్గొని మాట్లాడుతూ తరతరాలు మారినా వెనుకబడినటువంటి ప్రాంతమైన నారాయణపురంలో బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉన్నారని, వారి పిల్లలు ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.



వారికి ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక నాయకులు బుగ్గ రాములు, శ్రీనివాస్, శ్రీకాంత్, నర్సింహ, కిషోర్, యాదగిరి, ఆనంద్, లింగస్వామి, కుమార్, రమేష్, కట్టెల వీరస్వామి, దువ్వ నవీన్ తదితరులున్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన

**చౌప్పదండి (ప్రభాతవార్త):**

పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద అగ్ని మాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంటలను అర్పడము, సిలిండర్ పేలే సమయంలో ముందస్తు చర్యలు తీసుకోవడం లాంటి విషయాలపై ప్రజలకు పూర్తి స్థాయిలోఅవగాహన కల్పిస్తూ ప్రదర్శించారు. ఏమైనా ప్రమాదాలు జరిగితే వెంటనే సమాచారాన్ని అందించాలని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)**



సంస్థాన్‌నారాయణపురం మండలంకు చెందిన శివతేజ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న లక్ష్యంతో సమకూర్చిన రూ.లక్షను ఆ కుటుంబానికి ఆదివారం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇక ముందు కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు రమేష్, ఉప్పల రవికుమార్, సూరపల్లి శ్రవణ్, బొద్దుపల్లి శేఖర్ తదితరులున్నారు.

# బాలకిషన్ మృతి పట్ల ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీల సంతాపం

**చౌటుప్పల్, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)**



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చెక్క బాలకిషన్(45) శనివారం గుండె పోటుకు గురై మృతి చెందాడు. ఆదివారం ఉదయం స్వగ్రామంలోని ఆయన నివాసాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌లు వేర్వేరుగా సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంతాపం తెలిపిన వారిలో బిఆర్ఎస్, కాంగ్రెస్, గ్రామానికి చెందిన ప్రముఖులు తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం

<u>కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :</u>

కాగజ్‌ణగర్ పట్టణంలోని పెట్రోల్ పంప్ ఏరియా ప్రయాణ ప్రాంగణం వద్ద స్వీర్గీయ కోనేరు సూర్యనారాయణ జ్ఞాకార్థం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, టీఆర్ఎస్ నాయకులు హబీబ్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పిసిసి అధ్యక్షుడు లక్ష్మయ్యతో జువ్వాడి సోదరుల భేటీ

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>



పట్టణంలోని కోరుట్ల కా ంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సి ంగరావు నివాసంలో మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యతో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, జువ్వాడి నర్సి ంగరావు, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నిజామబాద్ అర్బన్ కాంగ్రెస్ ఇంచార్జి తహైర్ భాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు ఆదివారం సమావేశమయ్యారు. మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడాలని కాంగ్రెస్‌కి రాష్ట్రంలో సానుకూల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే కార్యకర్తలు రెట్టింపు ఉత్సా హంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కోరుట్ల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, మెట్‌పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, యూత్ నియోకవర్గ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మండలా ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, కంబ సురేష్, మెట్‌పల్లి యూత్ అధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు సత్యనారాయణ, రంజిత్, భూమేష్, వాసం అజయ్, ఆశోక్, శ్రీధర్, నిఖిల్, కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు

<u>మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :</u>



పట్టణంలోని సాయిబాబా ఆలయం 12వ వార్షికోత్స వ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆధిక సంఖ్యలో తరలివచ్చి ప్రతే ్యక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు మహాజన్ నర్సి ంలు, దొంతుల రాజ్‌కుమార్, చుక్కయ్య, గణేష్, గోవర్ధన్, రాజేశ్వర్‌గౌడ్, రఘుపతిరెడ్డి, దయాకర్, నాగేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ పరామర్శ

<u>ముత్తారం/కమాన్‌పూర్, ప్రభాతవార్త.</u>



కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన తోడేటి పర్వతాలు ఇటీవల మృతి చెందగా, ఆయన దశ దిన కర్మను ఆదివారం నిర్వ హించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పాల్గొని మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట తిరుపతి, మల్హర్ మండల యాదవ సంఘం అధ్యక్షులు బొంతల రాజు, నరేష్ తదితరులున్నారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నిరసన

### -అంబేద్కర్ విగ్రహానికి వినతి

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>




కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన పెన్షన్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని టిఎస్‌సిపిఎస్ ఈయు ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు జిల్లా కేంద్రంలోని పాత హైస్కూల్‌లో ఆదివారం సమావేశమై ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్ళి భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎసి ్స,ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు మాట్లాడుతూ అంబేద్కర్ దూరదృష్టితో రచించిన భారత రాజ్యాంగంలోని 309ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్‌లు రాష్ట్ర పరిధిలోనే ఉండాలని ఉంది కానీ దీన్ని కాలరాసూ ్త ఉద్యోగి సామాజిక భద్రత కోసం పిఎఫ్ఆర్డీఎ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం షేర్ మార్కెట్ పాలు చేస్తుందని, సిపిఎస్ విధానం ఆర్టికల్ 14కు విరుద్దమని, ఒకే స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులందరకు సమాన సామాజిక భద్రత లేక పోవడం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పిఎఫ్ఆర్డీఎ చట్టంను రద్దు చేయాలనిసామాజిక భద్రతను కల్పించాలని, పెన్షన్ లేకుండా చేస్తున్న కంట్రిబ్యూటి పెన్షన్ స్కీంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ పద్దతి అమలు పరిచేలా రాష్ట్ర ప్రభుత్వంకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య, గోవింద్ నాయక్, గణేష్, స్కైలాబ్ రమేష్ నాయక్, రాజు,

## చలివేంద్రంను ప్రారంభించిన టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>



పట్టణంలోని వాసవి మాతా ఆలయం పక్కన నూతనంగా ఆర్యవైశ్య సినియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. సంజయ్ మాట్లాడుతూ చలివేంద్ర ఏర్పాటు మంచి కార్యక్రమమని మార్కెట్‌కు వచ్చే వారికి, కొనుగోలు దారులకు, అమ్మకదారులకు వేసవి దృష్ట్యా మంచి నీటి సౌకర్యం లభిస్తుందన్నారు. ఈ వేసవిలో దాహం తీర్చడం ఎంతో మంచి పని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మంత్రి అంజయ్య, మున్సి పల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సి లర్ జక్కని సుజాత కుందన్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట సుమన్, దొంతుల లక్ష్మినారాయణ, ముక్క శ్రీనివాస్, ఆశోక్, రాగ రమణయ్య, తిరుపతి, జగదీశ్వర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ సంఘం ఖమ్మంపల్లి కమిటీ ఎన్నిక

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, యూత్ అధ్య క్షులు చెలుకల యుగేంధర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా జాగిరి సమ్మయ్య, ఉపాధ్యక్షులు మాయ రాములు, కోశాధికారిగా గొర్రె సమ్మయ్య, యూత్ అధ్యక్షులుగా జంగం కుమార్, ప్రధాన కార్యదర్శిగా గొర్రె రాకేష్, ఉపాధ్యక్షులుగా మాయ వంశీ, కోశాధికారిగా వేల్పుల అనిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి యాదవ్ మాట్లాడుతూ యాదవులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని, యాదవుల అభివృద్ధికి ఒకరికొకరు సహకరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు గంగుల రాయలింగు, మాజీ మండల అధ్యక్షులు మారేడుగొండ రాజయ్య, ప్రధాన కార్యదర్శి సింగనవేన సదయ్య తదితరులున్నారు.

## ఎమ్మార్పిఎస్ మల్లాపూర్ మండల కన్వీనర్‌గా సురేష్

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>

మల్లాపూర్ మండల ఎమ్మార్పిఎస్ కన్వీనర్‌గా మండలంలోని రత్నాపూర్‌కు చెందిన దోనుపాల్ సురేష్, మండల ఉపాధ్యక్షుడిగా ఆకుల గంగాధర(నడికుడ)లను నియమిస్తూ రాష్ట్ర సీనియర్ నాయకుడు మూట్ల బుచ్చయ్య ఆదివారం నియమక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన సురేష్ మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ మాదిగ సంఘ నాయకులు పట్నం రమేష్, పట్నం మహేష్, లింగమూర్తి, సుద్దపల్లి మహేష్, గోపి, మల్లయ్య, సతీష్, గంగమల్లయ ్య, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదానికి గుర్రై గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త

### -పరామర్శించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్‌రావు

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>



మండలంలోని వి.వి.రావుపేటకు చెందిన కా ంగ్రెస్ కార్యకర్త దాస్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గుర్రై గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదివారం కరీంనగర్‌లోని ఆసుపత్రికి వెళ్లి గాయపడిన కార్యకర్తను పరామర్శించి ధైద్యులను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>

ముత్తారం గ్రామానికి చెందిన మబ్బు పద్మకు లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయ్యింది. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా ఆమె సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఈ చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాలతో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ పద్మ భర్త సమ్మయ్యకు ఆదివారం చెక్ అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, సీనియర్ నాయకులు అలగం సంపత్, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు అనుము లక్ష్మణ్, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, గ్రామ ప్రజలు బాలసాని రఘుపతి, రాపెల్లి కుమార్, బండి శంకర్, కాట్ల దేవేందర్, మబ్బు తిరుపతి తదితరులున్నారు.



# దేశ సంపద అంబానీ,ఆదానీలకు..

## మోదీ ప్రభుత్వ తీరుపై సిపిఐ నేతల విమర్శ




**డిండి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

దేశంలో ఉన్నటువంటి సంపదను మోడీ ప్రభుత్వం అంబానీ,ఆదానీలకు అప్పజెప్పి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్పోరేట్ వ్యక్తులకు కట్టపెడుతూ ప్రజా వ్యతిరేక పాలనకు పూనుకున్న బిజెపి ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని నిర్వహిస్తున్న ఇంటింటికి సిపిఐ అను నినాదంతో సాగనున్న ప్రచార జాతాను పల్లా వెంకట్‌రెడ్డి జండా ఊపి ప్రారంభించారు.అనంతరం హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి రాజీవ్‌చౌక్ వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రధాని నాయకత్వంలో 1000 రూపాయల నోట్లను రద్దుచేసి నూతనంగా ముద్రించిన 2000 నోట్లు ప్రారంభించిన కొంతకాలం మాత్రమే ప్రజల్లో ఉన్నాయని 2000నోట్లు కనుమరుగయ్యాయని, ప్రస్తుతం రాజకీయ నేతల, బీజేపీ పెట్టుబడిదారుల బ్యాంకుల్లో బీరువాల్లో 2000 నోట్లు మూలుగుతున్నాయని ఎన్నికల సమయంలో ఖర్చు పెట్టేందుకు వీలుగా ఉంటుందని 2000 నోట్ల చలామణి లేకుండా కేంద్ర ప్రభుత్వం రాజకీయ నేతల వద్ద ఉంచేందుకు పుట్టలో భాగమే 2000 నోట్ల ముద్ర అని అన్నారు.ఎల్ఐసి లాంటి లాభాల్లో ఉన్నటువంటి సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకు కుట్రపన్ని బిఎస్ఎన్ఎల్, విమాన యానం, నౌకా యానం పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్రపురితంగా బిజెపి మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఎంతో లాభాల్లో ఉన్నటువంటి ఎస్బిహెచ్ ఆంధ్ర బ్యాంక్ లాంటి బ్యాంకులను నష్టాల్లో ఉన్నటువంటి పనికి పనికిమాలిన, దివాళా తీసిన బ్యాంకుల్లో విలీనం చేశారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీల ఎంపీలు, ఎమ్మెల్యేలు మాట్లాడితే ఈడి,సిబిఐలు మోడీ జేబు సంస్థలను పంపి భయభ్రాంతులను గురిచేసి పార్టీలో చేర్చుకుంటున్నారని విమర్శించారు.బిజెపియేతర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలను పడగొట్టేందుకు గవర్నర్ వ్యవస్థ తీసుకురావడానికి బీజేపీ రాజకీయ నాయకులుగా మారారని విమర్శించారు.ఏదేమైనా ప్రజాకార్మిక, రైతు విద్యార్థి ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. నేటికీ కృష్ణా జలాల పంపిణీలో తీవ్రమైన అన్యాయం, జాప్యం జరుగుతూ వస్తుందని,కృష్ణానది జలాలను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయలేదన్నారు. సీపీఐ




జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కృష్ణా నదిపై చేపట్టిన పెండింగ్ ప్రాజెక్టులు సరిపోను నిధులు కేటాయించి పూర్తి చేయాలని,ఇంటి స్థలం ఉన్న పేదలందరికీ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, స్థలం లేనివారికి స్థలం ఇచ్చి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. రైతులకు రూ.1 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని,ధరణి పోర్టల్ అవకతవకలను సవరించి రైతుల సమస్యలు వెంటనే పరిష్క రించాలన్నారు. ధరణిలో సమస్యల పరిష్కారం కొరకు తాసిల్దారులకు బాధ్యతలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు, అర్హులైన ఒంటరి మహిళలకు, వితంతువులకు పెన్షన్లు ఇవ్వాలని.అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని అన్నారు.జిల్లాలోని పోడుభూము సాగుదారులకు తక్షణమే సాగు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ బృందం పాడిన పాటలు ప్రజల్లో చైతన్యం నింపాయి. జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లే నరసింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్, సిపిఐ జిల్లా సమితిసభ్యులు తూం బుచ్చిరెడ్డి,మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయకార్యదర్శి బొల్లె శైలేష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల ఆంజనేయులు, సిపిఐ కార్యవర్గసభ్యులు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ,గోరటి వెంకటయ్య,నూనె వెంకటేశ్వర్లు, హనుమాన్ల కేశవులు, సోమిడి శ్రీనయ్య, సర్పంచులు కిన్నెర యాదయ్య, వెంకట్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యనమల నవీన్, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు వడ్త్యా గణేష్, వెంగలయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## 100 పడకల ఆసుపత్రి వచ్చుడో.... అరకోటి వెంకటేష్ చచ్చుడో

**మర్రిగూడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



మర్రిగూడ మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి వచ్చులో లేదా అరకోటి వెంకటేష్ కొనసాగించే నిరహార దీక్షలో చచ్చుండా అంటై బిఆర్ఎస్ మండల సీనియర్ వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని వట్టిపల్లి చౌరస్తాలోని భ్యారత్ గార్డెన్స్‌లో మ ర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినే సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గునగంటి వెంకటేష్ సోమవారం నుండి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ముందు మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం తాను నిరవధికంగా ఆమరణ నిరహార దీక్ష చేపడతానని స్పష్టం చేశారు. ముందుగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ముందుగడా ఫ్లోరైడ్ ప్రాంతాలుగా పేరొ ందిన భట్లపల్లి, వెంకేపల్లి గ్రామాల్లో నేటికీ ఎంతో మంది ఫ్లోరోసిస్ భాదితులు ఉన్నారని, తక్షణం 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతై ఫ్లోరైడ్ భాదితులు ఇప్పటికీ బతికే ఉన్నారని, కృష్ణా నది నీళ్లు ఇంటింటికి ఇచ్చినప్పటికీ గత భాదితులు బతికే ఉన్నారని, వారి కోసం మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబాటు గురై అభివృద్ధ్ కి దైరమైన మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి, గుర్రంపోడు, మునుగోడు మండలాల నుండి రోజుకు 200 - 300 మంది రోగులకు ఆసుపత్రికి వస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు., నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు మర్రిగూడ బంద్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని మండల ప్రజలకు పిలుపు నిచ్చారు. అన్ని గ్రామాల ప్రజలు భారీ ఎత్తున కదలి 100 పడకల ఆసుపత్రికై నిర్వహించే మహాధరక్నాను విజయవ ంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అలివేలు నర్సి ంహ, శేఖర్, రఘు, రామలింగం, అంజి, కృష్ణ, శ్రీశైలం, గ్యార యాదయ్య, నర్సి ంహ, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

**నాగారం 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఆరవ తరగతిలో 100 సీట్లు మరియు ఇతర తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశ పరీక్ష నాగారం మండల పరిధిలో గల పసునూరు ఆదర్శ పాఠశాలలో జరిగింది. ఆరవ తరగతిలో 102 మంది గాను 77 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇతర తరగతులలో 24 మందికి 20 మంది హాజరయ్యారని స్కూల్ యజమాన్యం ఒక ప్రకలనలో తెలిపారు.

---

## ఉపాధిహామీలో రెండు పూటల పని విధానం రద్దు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి అయిలయ్య**

**కట్టంగూర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

ఎర్రటి ఎండలోఉపాధిహామీ పనులు రెండు పూటల చేయుస్తున్న విధానాన్ని తీసివేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి అయిలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున కట్టంగూర్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసివేసె కుట్రలో భాగంగా రోజు రెండుల పనిచేయాలని అలాగే పనిచేసే చోట రెండు సార్లు హాజరు వేసే విధానం తెచ్చి కార్మికును తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తు చట్టానికి దూరం చేసే దుర్మార్గమైన కేంద్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని హెచ్చరించారు. ఎండలను దృష్టిలోవుంచుకొని రెండుపూటల పని కాకుండా ఒక్క పూట పనిని పెట్టాలని గత సంవత్స రం పనిచేసిన కూలీలకు వేతనాల బకాయిలు చెల్లించాలని, ఉచిత బీమా సౌకర్యం, ప్రమాదంలో మృతిచెందిన కూలీలకు రూ.పది లక్షలు ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్ లో15శాతం నిధులు కేటాయించి 50 సంవత్సరాలు నిండిన



కూలీలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు ఇటుకాల సురేందర్, కట్టంగూర్ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డుపల్లి శ్రీను, పొడిచేటి రూప, ఏకుల సుజాత,కాడింగి ధనలక్ష్మి, ముక్కాముల సైదులు, అల్లి పార్వతమ్మ,నిమ్మనగోటి సుదర్శన్, ముక్కాముల అనిత, నర్సి ంహ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## నూనె యాదగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కట్టంగూర్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



ఇటీవల మృతిచెందిన మండలంలోని కురుమర్తికి చెందిన మాజీ ఉపసర్పంచి, కళాకారుడు,ఉపాధ్యాయుడు నూనె యాదగిరి కుటుంబానికి ఆదర్శ గురుకుల పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈమేరకు ఆదివారం కొంక ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కురుమర్తి గ్రామంలో ని యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి రూ.40వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొంక ప్రవీణ్‌కుమార్, గండమల్ల అంతయ్య,ఆదర్శ గురుకుల విద్యాలయం విద్యార్థులు వడ్లకొండ అశోక్, ఆర్.కే.ఎస్. మహేష్, ఐతగోని రామకృష్ణగౌడ్, నిమ్మల ఉపేందర్, కుందారపు శ్రీకాంత్‌రెడ్డి, కురుమర్తి గ్రామస్తులు ఇంద్రకంటి సాయికుమార్, ఇంద్రకంటి నగేష్, డూఆర్ డై యూట్యూబ్ ఛానల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

---

## ఈదులూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కట్టంగూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

మండలంలోని ఈదులూరు ఉన్నత పాఠశాలలో ఆదివారం 1995-1996 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు అప్పటి తీపిగుర్తులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు లక్ష్మణాచారి, వి.వెంకట్‌రెడ్డి, ఎం.వెంకట్‌రెడ్డి, పి.యోగానందం, భరత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎం.డి.మాజీద్‌బాబా, సిహెచ్ కళింగాచారి, నజీరొద్దీన్, ఆదిమూలం శ్రీనివాస్,గౌస్‌యాబీ, పూర్వవిద్యార్థులు ఎస్. పార్వతమ్మ, ఎం.చంద్రశేఖర్, పి.సోమయ్య, యు.శ్రీనివాస్, సిహెచ్ వేణు గోపాలచారి, ఎం.మహేష్, పి.సోమయ్య, అశోక్, కరుణ, కృష్ణవేణి, అండాలు, భవాణీ, నాగరాజు పాల్గొన్నారు.



# ఇంటింటికి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 15:*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అదేశాల మేరకు అనుముల మండలం పేరూరు గ్రామంలో అదివారం ఇంటింటికితెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అదేశాల మేరకు అనుముల మండలం పేరూరు గ్రామంలో అదివారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవరగన ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ గ్రామంలో పార్టీ జెండాను అవిష్కరించి సభ్యత్వ నోమదు ను చేయించారు. అదే విధంగా గతంలో తెలుగుదేశం ప్రభత్వుంలో చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరించి తెలియజేశారు. అనుముల మండలం పార్టీ అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో షేక్ మైబెల్లి, నిడమనూరు మండల అధ్యక్షులు మందా తిరుపయతయ్య,



సీనియర్ నాయకులు కర్నె రమణారెడ్డి, కంచర్ల వెంకన్న, జానపాటి రామారావు, వట్టే సత్యం, బైరి కోటయ్య, గోపనబోయిన సత్యానారాయణ, బైరు శ్రీను, ఎస్.కె. ఫాతిమాబేగం, వెంకటరమణ, పుల్లయ్య పాల్గొన్నారు.

# మంటలు అదుపు చేయాలి

*మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)*



అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు అందోళణ చెందకుండా మంటలను అదుపులోకి తెచ్చే చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ ఫైర్ అఫీసర్ రాజు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అదివారం పట్టణంలోని ప్రైవేట్ అసుపత్రి నిర్వాహకులకు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాల నియంత్రాలు బహుళ అంతస్తుల భవనాల్లో ఫైర్ సెఫ్టీ యంత్రాలు బిగించుకోవాలని, మంటలు అదుపులోకి తెచ్చే గ్యాస్ సిలిండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బీకు, అయ్యన్న, సతీష్, నర్సింహ్మారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న అఘయిత్యాలను అరికట్టాలి

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 15:*

మహిళలు, దళితులు, గిరిజనులు, పేదలపైన జరుగుతున్న అఘయిత్యాలను, దాడులను అరికట్టాలని అఖల భారత ప్రాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్వి పాలడుగు ప్రభావతి అన్నారు. అదివారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ మహిలలపై జరిగే దాడులకు పటిష్టమైన చర్యలు, సక్రమైన కౌన్సిలింగ్ లేదన్నారు. జిల్లా ఎస్పీ ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి బాధితుల పక్షాన నిలబడని పోలీస్ అధికారులను తక్షణమే మార్చాలని డిమాండఖ్ చేశారుమహిళలు, దళితులు, గిరిజనులు, పేదలపైన జరుగుతున్న అఘయిత్యాలను, దాడులను అరికట్టాలని అఖల భారత ప్రాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్వి పాలడుగు ప్రభావతి అన్నారు. అదివారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ మహిలలపై జరిగే దాడులకు పటిష్టమైన చర్యలు, సక్రమైన కౌన్సిలింగ్ లేదన్నారు. జిల్లా ఎస్పీ ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి బాధితుల పక్షాన నిలబడని పోలీస్ అధికారులను తక్షణమే మార్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిందితులను కాపాడే పోలీసుల మవైఖరిని ఎండగడుతూ నిరసనలు తెలియజేయాల్సి వస్తుందన్నారు. తిరుమలగిరి(సాగర్) మండలం కొంపల్లి గ్రామంలో జరిగిన సంఘటన అత్యంత బాధాకరమాన్నరు. బాధితురాలు దీపిక సహాయం కోసం మహిలా



సంఘాలను అశ్రయిస్తే నిందితుడు దీపిక తల పగలకొట్టి మహిళా సంఘాలపై చేయి చేసుకున్నారన్నారు. నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు. అదే విధంగా అన్నారంలో జరిగిన హత్య అత్యంత దారుణమని, కాల్ డేటా అధారంగా నిందితులను బయటికి తీయాలని,అదే విధంగా అన్నారంలో జరిగిన హత్య అత్యంత దారుణమని, కాల్ డేటా అధారంగా నిందితులను బయటికి తీయాలని, కిరాయి హంతకుల పాత్ర పెరుగుతుందని, వారిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి దైద జానకమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ పనులకు ఉపయోగించే వాహనాలను ప్రారంభించిన ప్రభుత్వ విఫ్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్టు పురపాలక సంఘ పట్టణ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పట్టణంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ నిమిత్తం, నీటి సరఫరా నిర్వహణ నిమిత్తం కొనుగోలు చేసినటువంటి రెండు స్వచ్ఛ ఆటోలను, రెండు వాటర్ ట్యాంకర్స్‌లను ప్రభుత్వవిఫ్, ఆలేరు నియోజకర్గం శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ఎరుకల సుధా హేమందర్ గౌడ్, వైస్ చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్స్ బూడిద సురేందర్, సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్, మాలోతు సరోజ హరీష్, దండబోయిన అనిల్, కొ ఆప్షన్ మెంబర్స్ పెరబోయిన పెంటయ్య, ఎస్.డి.బాబా, ఎండి.రిజ్వాన, పి.చక్రపాణి, కమీషనర్, కె.నరేష్‌రెడ్డి, మనేజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, డి.కిరణ్‌బాబు, ఎస్,ఇస్తారి, జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కంటి వెలుగు కార్యక్రమం

*త్రిపురారం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

అంధత్వ రహిత తెలంగాణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా జరుగుతోంది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ప్రత్యేక కంటి వైద్య నిపుణులు, వైద్య అరోగ్య సిబ్బంది, వివిధశాఖల అధికారుల సమన్వయ సహకారంతో జనవరి 19 నుండి మే 3 వరకు మండలంలోని అరు ప్రాథమిక అరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో సిహెచ్‌ఓ తావునాయక్, సూపర్‌వైజర్ లక్ష్మినారాయణల అధ్వర్యంలోని రెండు బృందాలు కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శని, అదివారాలతో పాటు, ఇతర ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించుకొని అన్ని పని దినాలలో ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 18 ఏళ్ల పై బడిన వయోజనులందరూ కంటి సమస్యలపై అయా కేంద్రాల్లో వైద్య పరీక్షలు చేయించుకుంటే అవసరమైన వారికి, ఉచితంగా మందులు అద్దాలతో పాటు అవసరం ఉన్న వారికి కంటి అపరేషన్లు రిఫర్ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 13630 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 2350 మందికి ఉచితంగా మందులు 630మందికి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా 1979 మందికి రీడింగ్ గ్లాసులు అందజేసినట్లు తెలిపారు.కంటి వెలుగు



కార్యక్రమంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వైద్యరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, అశా కార్యకర్తలు తదితరులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయన వెంట వైద్యులు మోమాసిరాజుద్దీన్, సంజయ్‌లున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిమాపక అవగాహన

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట పట్టణంలో అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైర్ ఏజెన్సీ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ .. అకస్మాత్తుగా మంటలు చెలరేగినా ఇంటిలోని నుండి వంట గ్యాస్ బండ నుండి మంటలు చెలరేగినా వాటిని ఎలా అదుపుచేయాలని వివరించారు. అలాగే మంటలు అదుపు చేయు విషయమై ప్రజలు అడిగిన ప్రజలను నివృత్తి చేశారు.

# నిబంధనలు పాటించండి..నిర్ధేశిత మద్దతు ధర పొందండి

*త్రిపురారం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

రైతులు మధ్య దళారులను అశ్రయించకుండా తాను పండించిన పంటలను వారి ముంగిట్లోనే గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించే రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించి నిర్ధేశిత ధర పొందాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. అదివారం మండలంలోని లచ్చితండా, మాటూరు, వస్రాతంతండా గ్రామాల్లో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జడ్‌పిటిసి ధనావత్ భారతి, నిడమనూరు ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపిఎం అశోక్‌కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించే రైతులు 17శాతం లోపు తేమ, తాలు, మట్టి పెల్లలు లేకుండా తమ కల్లాల వద్ద అరబెట్టుకొని విక్రయ కేంద్రాలకు తరలించాలన్నారు. అక్కడ ధాన్యం రాశులను పరిశీలించిన వ్వసాయాధికారులు నాణ్యత ధృవీకరించిన అనంతరం రైతు పొలం పాస్‌పుస్తకంతో పాటు అదార్‌కార్డు బ్యాంక్ పాస్‌పుస్తకం(అదార్‌బ్యాంక్ ఎకౌంటర్‌కు లింక్ అయిన ఫోన్‌నెంబర్ గల) అదించాలని, రైతులకు ఓటిపి వచ్చిన అనంతరమే సీరియల్ ప్రకారంగా కాంటాలు వేయించుకొని నిర్వాహకులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మంగ్తానాయక్, నగరా గౌతమి, వాంకుడోతు లలిత, నాయబ్ తహాశీల్ధార్ గాదె సైదులు, ఎంఅర్ఐ గుండెబోయిన సైదులు, ఎంపిటిసి రవి, నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, వెంకట్రాంనాయక్, బాలునాయక్, బిచ్చు,



సంఘబంధం అధ్యక్షులు శ్రీదేవి, కైక, సుజాత, సిసి హేమనాయక్, మార్కెటింగ్ సిఅర్‌పి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం రఘునాథపురం గ్రామం నుండి బీజేపీ యువమోర్చా మండల మాజీ అధ్యక్షులు ఎరుకల యతీశ్వర్‌గౌడ్ నాయకత్వంలో సుమారు 250 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ కార్యకర్తలే మా బలం, మా బలగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండు అరుణ్‌కుమార్



బీజేపీ గ్రామశాఖ కార్యదర్శి, ఎడ్ల బుచ్చిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వీరితో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని గోపరాజుపల్లికి చెందిన ఎనుగుల లింగయ్య అనారోగ్యానికి గురై ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులకు మాజీ సింగిల్ విండో చైర్మన్ వాకిటి అనంతరెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, పాశం సత్తిరెడ్డి, సామరాంరెడ్డి, గరిషే రవి, పల్సం సతీష్ గౌడ్, పల్లెర్ల సుధాకర్, కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న, పులిపల్పుల రాములు గౌడ్, సలిగంజి బిక్షపతి, సంగిశెట్టి రమేష్, మైసొల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

యాదాద్రి జిల్లా ఆత్మకూరు మండలం కురెళ్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కురేళ్ల గ్రామంలో నూతన విగ్రహ ఆవిష్కరణ చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా డిఎల్‌డిపి చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, గ్రామ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య యాదవ్, ఉప



సర్పంచ్ కొమ్ము నరేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గట్టుసింగారం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని గట్టుసింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. ఎన్నిక ప్రకటనను ఆమోదిస్తూ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా దురుసోజు రవీంద్రచారి, ఉపాధ్యక్షులుగా నల్లబెల్లి వీరయ్య, ప్రధాన కార్యదర్శి వేముల సైదులు, కోశాధికారి మార్త అంజయ్య, అంబటి బాల్‌రెడ్డి, మార్త రాజు, పడాల అంజయ్య, చెరుకు శ్రీను, వల్లపు లింగస్వామి, సట్టు నర్సిరెడ్డిలను గ్రామకమిటీగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాల కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. మండల అధ్యక్షులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భీమా కుటుంబానికి ధీమా: సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

భీమా అనేది ప్రస్తుత కాలంలో ప్రతి కుటుంబానికి అండగా ధీమాగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ భీమా చేయించుకుంటే తమ కుటుంబానికి పెద్ద సాయం చేసిన వారు అవుతారనని, ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షత వహించిన స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకల కింద ప్రమాదభీమాగా రూ.2లక్షలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేయబడును అని అందుకు గ్రామ ప్రజలు బ్యాంకులో సంప్రదించి నమోదు చేయించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, రచ్చ గోవర్ధన్, యాస ఇంద్రారెడ్డి, లోడి వెంకటయ్య, పోతగాని మల్లేశం, పంజాల వెంకన్న, గజరాజు కాశీనాద్, బొబ్బల లాల్‌రెడ్డి, కోరే మల్లేశం, వేముల లావణ్య నర్సింగరావు, గట్టు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన

రాజాపేట ప్రభాతవార్త:

ఏకాదశి పురస్కరించుకొని ఆదివారం రాజాపేటలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞ నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. మర్కుక శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వేకువజామున హరే రామ నామ సంకీర్తన చేస్తూ ప్రధాన వీధులలో నగర సంకీర్తన సాగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమై శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామివారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, హనుమాన్ దేవాలయం, అభయాంజనేయ స్వామి వారి ఆలయం ముందు నుండి ఈ కార్యక్రమం సాగింది. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ మొదలగు పూజలు చేయగా ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, బుడుమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, నాల్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, బెజుగం నాగభూషనం,



బీర్రు శ్రీనివాసులు, పెద్ది సంతోష్, డాక్టర్ భోగా జ్ఞానేందర్, ఎక్కల దేవి సోమరాజు, నంగునూరు సోమయ్య, ఇమ్మడి శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత రామకృష్ణ శర్మకు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్ శర్మకు ఇటీవల ఉత్తమ వైదిక పురోహిత బిరుదుతోపాటు నంది అవార్డు రావడంతో ఆదివారం ఆలయంలో పలువురు చేనేత శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపి ఆశీర్వాదం పొందారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ మొదటగా పూజలు చేయగా ఈ కార్యక్రమంలో అర్చకులు మార్త జగదీశ్వర్, బుడుమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, నాల్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, బెజుగం నాగభూషణం, బీర్రు శ్రీనివాసులు, పెద్ది సంతోష్, డాక్టర్ భోగా జ్ఞానేందర్, ఎక్కల దేవి సోమరాజు, నంగునూరు సోమయ్య, ఇమ్మడి శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ గ్రామ శాఖ భూపాల్‌రెడ్డి నాయకత్వంలో రుస్తాపూర్‌కు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి యాదగిరిగుట్టలోని గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై వివిధ గ్రామాల నుండి భారీగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, యుగేందర్‌రెడ్డి, సుమంత్, శ్రీధర్‌రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజాపేటలో క్యాన్ల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రంలో అంబేద్కర్ వాడ సాయి నగర్‌కాలనీ(ఎర్రగోకుల వాడ) బెస్తవాడలలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో ఆదివారం మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం, టౌన్ ఇన్చార్జ్ నవీన్‌కుమార్, శ్రీరాముల ప్రశాంత్, కృష్ణ, శ్రీను, గౌటే సాయి, సున్నంబట్టి ఈశ్వర్, కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిల్యానాయక్

దేవరకొండ,16ఏప్రిల్,ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి అధ్యక్షులు ,నల్లగొండ పార్లమెంటు సభ్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఆదివారం దేవరకొండ కాంగ్రెస్ నాయకులు , టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దేవరకొండ రాజకీయాల గురించి బిల్యానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో జరిగే రాజకీయ పరిస్థితులపై గంటపాటు సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలని , ఇందుకు రానున్న రోజులలో తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని, ఆ దిశగా కార్యక్రమాలు చేపట్టి ప్రజలతో మమేకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోతీరాం నాయక్, జైపాల్ నాయక్, రాజు నాయక్ ఉన్నారు.



# అసమానమైన వ్యక్తికి..అరుదైన గౌరవం

**-వెంకటరమణచౌదరికి తెలుగు రత్న అవార్డు ప్రధానం**
**-అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది**

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



నిరాడంబరత..నిస్వార్థమైన ప్రజాసేవ, ప్రజలే కుటుంబమంటూ గ్రామస్వరాజ్య స్థాపనలో భాగంగా గ్రామాభివృద్ధికి ధ్యేయంగా పనిచేసిన తనకు లభించిన అపూర్వ గౌరవం మా గ్రామ ప్రజలందరికి చెందుతుందని తెలుగు రత్న అవార్డు గ్రహీత, శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) అన్నారు. ఇటీవల జాతీయ గ్రామ గ్రామీణ్ పంచాయతీ అవార్డులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ వెంకట రమణచౌదరి(బాబి)ని తెలుగు ఉగాది మహోత్సవాలు జయహో భారతీయం 6వ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా వారి ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఆదివారం వేలాది మంది అహుతులు మధ్య రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో తెలుగురత్న అవార్డుప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వెంకటరమణచౌదరి మాట్లాడుతూ తెలంగాణలో నూతన గ్రామపంచాయతీల ఏర్పాటులో భాగంగా అవిష్కరించిన తమ గ్రామపంచాయతీని ప్రభుతస్వం అందించే నిధులను ప్రజా భాగస్వామ్యంతో, ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికబద్ధంగా, శాశ్వత ప్రాతిపదికన వనరుల కల్పన ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేసిన తనకు లభించిన ఈ అరుదైన గౌరవాన్ని మా గ్రామ ప్రజలకు అంకితమిస్తున్నారు. ఈ సందర్భంగా అయన నిర్వాహకులు ఘనంగా సన్మానించి, అభినందించారు. అవార్డు గ్రహీతను పలువురు ప్రశంసించారు.

# ఓయూ ప్రత్యేక శిక్షణకు రుషికేశ్వర్‌రాజు

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగ సిబ్బందికి సమాచారహక్కు చట్టంపై శిక్షణ తరగతులు నిర్వహించేందుకు మిర్యాలగూడ పట్టణానికి చెందిన రుషికేశ్వర్‌రాజు అహ్వానం అందుకున్నట్లు తెలిపారు. సమాచారహక్కు సలహా, సహాయ రక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తున్న రుషికేశ్వర్ ఇప్పటికే పలు జిల్లాల్లో తరగతులు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగులు, యువతకు చట్టంపై విస్తృత అవగాహన కల్పించారు. కాగా ప్రఖ్యాత ఓయూ రిజిస్ట్రార్ నుంచి అందిన అహ్వానంలో 17న పిఐఒ, ఎపిఐఒ, అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్‌కు 18న



సూపరింటెండెంట్స్, సీనియర్ అసిస్టెంట్స్, నాన్‌టీచింగ్ సిబ్బందికి అవగాహన తరగతులు నిర్వహించాల్సి ఉన్నట్లు పేర్కొన్నారు. తనతో పాటు రాష్ట్ర ఈసి మెంబర్ సిలివేరు భానుశ్రీకు అహ్వానం అందినట్లు తెలిపారు.

## రూ.10వేల అర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురంకాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో దెబ్బతిన్న జమీలబేగం ఇంటిని అది వారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరిశీలించారు. ఘటనలో ఇంట్లోని వస్తువులు అగ్నికి అహుతై అస్థి నష్టం జరిగినటున్న గుర్తించిన ఎమ్మెల్యే బాధితురాలికి రూ.10వేల అర్థిక సాయం చేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, శ్రీనివాస్‌గౌడ్, సలీమ్, మదార్‌బాబా, రాజేంద్రప్రసాద్, ఇమ్రాన్, నాగభూషణంలున్నారు.

## నూతన కార్యవర్గం ఏర్పాటు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త నార్కట్‌పల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఆదివారం ఏర్పాటు చేశారు.నూతన అధ్యక్షునిగా సోమ యుగంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలగోని నరేశ్, కోశాధికారి పైళ్ళ నర్సి రెడ్డి, ఉపాధ్యక్షునిగా మల్లెబోయిన సత్తయ్య, సహాయ కార్యదర్శి ఎక్కూరి చిరంజీవి ప్రమాణ స్వీకారం చేశారు.లారీ ఓనర్ల సమస్యలు తీర్చడానికి పూర్తి కృషి చేస్తామని అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సామ కొండల్ రెడ్డి, కార్యదర్శి పన్నాల నరేందర్ రెడ్డి, లారీ యజమానులు వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి, సైదులు, ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల భవిష్యత్తుకు అండగా

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త




అందరివాడిగా ఉంటూ తనకు వీలైనంత సహాయం చేసే మనసున్న నాయకుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరో మారు తమ దాతృత్వగుణాన్ని చాటుకున్నారని ఆయన అభిమానులు కొనియాడారు. మండలంలోని కొండపాకోని గూడెం గ్రామానికి చెందిన గుండ్ల పల్లి వెంకన్న ఇటీవలి గుండెపోటుతో మరణించగా, కొద్ది రోజుల క్రితం అతని భార్య కూడా చనిపోయింది. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన వారి ఇద్దరు కుమారులు పరశురాములు, శివకుమార్‌లకు అండగా తానున్నానంటూ ఆయన ముందుకు వచ్చి వారికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు వారిద్దరి పై చదువుల బాధ్యత తనదే అని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరే విధమైన సహాయం కావాలన్నా నేనున్నానని భరోసా ఇచ్చారని తెలిపారు.

## ఆత్మీయసమ్మేళనం విజయవంతం

చింతపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా జరిగిందని , భారీస్థాయిలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు చింతపల్లి మండల ప్రజానీకానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం టిఆర్ఎస్‌పార్టీ కెసిఆర్ వల్లనే జరుగుతుందని అన్నారు. అదేవిధంగా దేవరకొండ అభివృద్ధి ఇంకా జరగాలంటే ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సభతో రవీంద్రకుమార్ గెలుపు తథ్యమని చింతపల్లి మండలం నుండి సుమారు 10వేల మెజార్టీ ఇవ్వబోతున్నామని ఆయన స్పష్టం చేశారు.

## దర్గాలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

చింతపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల పరిధిలోని పికె మల్లేపల్లి గ్రామంలో గల హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా అభివృద్ధికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారుకార్యక్రమంలో యాచారం మాజీ జెడ్‌పిటిసి కర్నాటి రమేష్, సీనియర్ నాయకులు రాజునాయక్, దర్గా కమిటి చైర్మన్ కెవి.రమేష్‌రాజ్ బంటి యూత్ ఫోర్స్ సభ్యులు జెర్కొని రాజు, జానీపాషా, బద్రినాథ్‌గుప్తా, బొట్టు ప్రవీణ్, కల్లూరి శివ, సాయి,కరునాకర్ ,పవన్, గణేష్, చింటూ, దర్గా ముజావర్‌లు మహ్మద్ జయ్యద్‌పాషా, యూసుఫ్ పాషా, షరీఫ్ పాషా, దర్గ కమిటి సభ్యులు అనిల్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మదనాపురం గ్రామ పంచాయితికి ప్రథమ బహుమతి

చింతపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:



చింతపల్లి మండ పరిధిలోని మదనాపురం గ్రామ పంచాయితీలో బృహత్ పల్లెప్రకృతి వనం 15ఎకరాలలో అభివృద్ధి చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్రంలో మదనాపురం గ్రామం ప్రథమ బహుమతి అందుకుంది. ఈ మేరకు బహుమతిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ,రాష్ట్ర రైతు బంధు అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిల చేతులమీదుగా గ్రామ సర్పంచ్ ఉడుత అఖిల యాదవ్, పంచాయితి సెక్రటరీ తీగల కవితలు అందుకున్నారు. గ్రామాభివృద్ధికొరకు సహకరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎల్ఓసి అందజేత

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



చికిత్స తరువాతే కాదు చికిత్సకు ముందే అవసరమైన అన్ని ఖర్చులను ప్రభుత్వం చెల్లించే విధంగా ఎల్ఓసిని అత్యవసర చికిత్స కొరకు అంద జేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శం అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన నీల లింగయ్య అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.2 లక్షల రూపాయల ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు ఆయన అందేశారు.

## సజావుగా సాగిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

తిరుమలగిరి 16 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అనంతారం గ్రామంలో గల మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తికై ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్ష సజావుగా జరిగిందని ప్రిన్సిపాల్ వేముల బాలరాజు తెలిపారు. 203 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 162 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.

## సిసి రోడ్ల పనులు ప్రారంభం

తిరుమలగిరి 16 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీలోని 6వ వార్డు మాలిపురంలో సిసి రోడ్ల పనులను వార్డు కౌన్సిలర్ కేదురుపాక శ్రీలత రాములు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెనిగల రాములు, బిఆర్ఎస్ నాయకులు ఇట్ట వెంకటరెడ్డి, మోడేపు వీరన్న, జంపాల వెంకన్న, సత్తయ్య, సైదులు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కుర్రారం రెడ్డి సంక్షేమ సంఘం ఆవిర్భావం

రాజాపేట ప్రభాతవార్త :



రాజాపేట మండలం కుర్రారం గ్రామ రెడ్డి సభ్యులందరూ కుర్రారం రెడ్డి సంక్షేమ సంఘం ఆదివారం ఏర్పాటు చేశారు. కుర్రారం రెడ్డి సంకేమ సంఘం నూతన కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది. కుర్రారం రెడ్డి సంకేమ సంఘం అధ్యక్షులుగా రావి కొండల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రేకులపల్లి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెంటపర్తి కమలాకర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కత్తుల అంజిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆలేటి దామోదర్ రెడ్డి, కోశాధికారిగా రొండ్ల రాంరెడ్డి, సభ్యులుగా రాపోలు మల్లారెడ్డి, ముక్కెర నాగేశ్వర్ రెడ్డి, ఆవుల మల్లారెడ్డి, ఏలపాటి జయపాల్‌రెడ్డి, ఎడ్ల నరేందర్‌రెడ్డి, పెంటపర్తి నారాయణరెడ్డి, కుర్రారం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు పెంటపర్తి మాధవరెడ్డి, బూత్కూరి నర్సిరెడ్డిలను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులు కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. కుర్రారం రెడ్డి సభ్యులందరి సంక్షేమం కోసం నూతన కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య

కేంద్రంలో ముస్లిం సోదరులు



ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు నకిరేకల్ మాజీ వార్డు మెంబర్ గుణగంటి రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులుగా గుండా జలంధర్ రెడ్డి, ఎస్సీ సెల్ నకిరేకల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ మండల అధ్యక్షులు నకిరేకంటి శ్రీను, గంగారపు గణేష్, ఎడ్ల మాహాలింగం తదితరులు పాల్గొన్నారు.

## తోపుచర్లలో రంజాన్ తోఫా పంపిణీ

మాడ్గులపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మైనారిటీలకు అందించే రంజాన్ తోఫాలను ఆదివారం మాడ్గుపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని మస్జిదే ఆక్సాలో 45మంది ముస్లిం మైనారిటీలకు స్థానిక ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండల ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యుడ్ షేక్ మౌలాలీ, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, తోపుచర్ల ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, గ్రామ పంచాయితీ సర్పంచ్ మంగయాదగిరిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మంతాలను అన్ని కులాలను సమాన దృష్టితో సర్వమతాల సంప్రదాయాలను గౌరవిస్తూ భిన్నత్వంలో ఏకత్వంలా ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ముస్లింలు నెలరోజులపాటు ఉపవాసాలు ఉండి రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు బంధ/ సమితి గ్రామ అధ్యక్షుడు గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు షేక్ ఖాసీం, షేక్ రహిమత్‌బీ, బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల గ్రామశాఖ అధ్యక్షులు ఎరెడ్ల అంజిరెడ్డి, గమిని నిరంజన్ నాయకులు, ఎరెల్ల శ్రీనివాస్ రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, ముస్లిం మైనారిటీలు షేక్ సర్దార్, షేక్ సత్తార్ షేక్, ఇమాం అలీ, షేక్ ఖలీల్ పాషా, షేక్ రషీద్, షేక్ మునిర్, షేక్ అంకుసలి, షేక్ యూసుఫ్, షేక్ మేరాజ్ పాషా, షేక్ జావిద్, షేక్ రహీం, షేక్ జానిమియా, షేక్ ఉస్మాన్, షేక్ రియాజ్, షేక్ నిషాద్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

మాడ్గులపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



హిందూ ముస్లిం సోదరబావానికి, మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని తోపుచర్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ మంగ యాదగిరి, ఎంపిటిసి కత్తికనకరెడ్డిలు అన్నారు. ఆదివారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని మస్జిదే ఆక్సా మాజీ సర్పంచ్ ఎరెడ్ల రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.ఎరెడ్ల శ్రీనివాసరెడ్డి రంజాన్ సందర్భంగా ముస్లిం మైనారిటీలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు షేక్ ఖాసీం, షేక్ రహిమత్ బీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఎరెడ్ల అంజిరెడ్డి, గమిని నిరంజన్ నాయకులు, ఎరెల్ల శ్రీనివాస్ రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, ముస్లిం మైనారిటీలు షేక్ సర్దార్, షేక్ సత్తార్ షేక్, ఇమాం అలీ, షేక్ ఖలీల్ పాషా, షేక్ రషీద్, షేక్ మునిర్, షేక్ అంకుసలి, షేక్ యూసుఫ్, షేక్ మేరాజ్ పాషా, షేక్ జావిద్, షేక్ రహీం, షేక్ జానిమియా, షేక్ ఉస్మాన్, షేక్ రియాజ్, షేక్ నిషాద్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కుర్రారం గ్రామం ఎస్సీ కాలనీలోని రేణుక ఎల్లమ్మ గుడి నూతన నిర్మాణానికి ఆదివారం గుడి శంకస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గుడి నిర్మాణం పాండువుల భాను ప్రకాష్ గౌడ్ సహకారంతో పూర్తిస్థాయి గుడి నిర్మాణం చేపడుతున్నట్లు ఎస్సీ కాలనీ కుల పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణ పనులు భాను ప్రకాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సీ కులస్తులు భాను ప్రకాష్ గౌడ్‌ను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూకంటి మమతా బాలస్వామి, ఉపసర్పంచ్ బూత్కూరి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, ఎంపీటీసీ రాపోలు కవితా తిరుపతిరెడ్డి, పాండువల బసవయ్య గౌడ్, రావుల చంద్రయ్య, బూరుగు శీను, గ్రామస్తులు, ఎస్సీ కుల సభ్యులందరూ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

గురుకుల పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదిఓ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకోసం ఆదివారం నిర్వహించిన గురుకుల ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో మొత్తం 525మంది విద్యార్థులకు గాను 443మంది విద్యార్థులు ప్రవేశపరీక్షకు హాజరైనట్లు పాఠశాల సిఎస్ విజయలక్ష్మీ తెలిపారు. విద్యార్థులకు సౌకర్యార్థం చల్లని తాగునీరు, వైద్య సదుపాయాలను కల్పించినట్లు ఆమె తెలిపారు.

## చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మండలంలోని చింతకుంట్ల గ్రామంలో దాతల సహాయంతో నూతనంగా ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి ఆదివారం పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణూధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ తెల్లదొరలను గడగడలాడించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార ్యక్రమంలో సర్పంచ్ పంది రుద్రమ్మశ్రీను, ఉపసర్పంచ్ యేకుల సురేష్, దూదిపాల శ్రీధర్ రెడ్డి, దూదిపాల శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు శవ్వ ఆంజనేయులు, ఎల్లయ్య, రాజు, అంజియాదవ్, బాలకృష్ణ, మహేష్, ఆంజనేయులు, నగుష్, ఏడుకొండలు, సైదులు, అనిల్, ముత్యాలు, శ్రీనివాస్, శివ, ఈదయ్య తదతరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసన

## వినూత్న రీతిలో నిరసన తెలిపిన మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్

## ధాన్యం కల్లా వద్దే రాత్రినిద్ర, స్నానాదులు, అల్పాహారం స్వీకరణ

*వేములపల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలో్ల వరిధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా శనివారం రాత్రి వేములపల్లి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కల్లావద్దే రాత్రి నిద్రచేసి ఆదివారం ఉదయం అక్కడే స్నానాదులు, అల్పాహారంచేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్. వేములపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధానయం కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న వెతలు తెలుసుకొని శనివారం ధాన్యం రాశులపై నల్లజెండాలుపాతి నిరసన తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులకు తాగునీటి సదుపాయం, భోజన వసతి కల్పించి రాత్రి అక్కడే రైతులతో కలిసి నిద్రించారు. ఆదివారం ఉదయం నిద్రలేచిన తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కాలకృత్యాలు తీర్చుకొని స్నానం చేసిన మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్ ధాన్యం తెచ్చిన రైతులతోకలిసి అల్పాహారం భుజించారు. ఈసందర్భంగా రేపాల మాట్లాడుతూ ఐకెపి సెంటర్లను ప్రారంభించిన పాలకులు, అధికారులు ధాన్యం కొనుగోలును గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి 15రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కూడా అధికారులు ధాన్యాన్ని లిప్టు చేయకపోవడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశ్వారు. ప్రతిగింజ ధాన్యం కొంటానని చెబుతున్న ప్రభుత్వం మాటలు నీటి మూటలు అయ్యాయన్నారు. నిన్నటి నుంచి ఐకెపి సెంటర్లలోనే ఉండటంతో రైతులు పడుతున్న ఇబ్బందులు ఎంత భయంకరంగా ఉంటాయో అర్థమైందన్నారు. అందరి ఆకలి తీర్చే రైతన్న అన్నంకోసం పరితపించడం బాధ కలిగించిందన్నారు. ఇప్పటికైనా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.





# అగ్నిమాపక వారోత్సవాల సిల్వర్‌స్టార్ మెథడ్

*నిర్మల్, ప్రభాతవార్త :*

అగ్నిమాపక వారోత్స వాలలో భాగంగా మూడవరోజున జీకే హాస్పిటల్, పద్మిని హాస్పి టల్‌లో అగ్నిమాపక వారోత్స వాల కార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారి ఎస్ఎఫ్ఓ జైత్రం ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మిని హాస్పిటల్‌లో సిల్వర్ స్టార్ మెథడ్‌ని ప్రయోగించి అక్కడ ఉన్న పేషెంట్స్‌ని, సిబ్బందిని అబ్బురపర్చారు. ఈ సిల్వర్ స్టార్‌మెథడ్‌ని ఎప్పుడు ప్రయోగిస్తారంటే ఎప్పుడైనా ఎవరి ఇంటికైనా అగ్ని తగిలి పొగరూపంలో బయటకి వెళ్లిన గాలి ద్వారా ఏదైనా వ్యక్తి స్పృహ తప్పి పడిపోతే ఈ ప్రయోగం చేయడం వలన ఆ వ్యక్తికి ఎటువంటి అపాయం ఉండకుండా మళ్లీ యధాస్థితికి వస్తాడని తెలియజేశారు. ప్రయోగపూర్వకంగా పద్మిని ఆసుపత్రిలో చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి జైత్రం, లీడింగ్ ఫైర్‌మాన్ అశోక్, డిఓపి హుస్సేన్, ఎఫ్ఎం అజయ్ కుమార్, అరుణ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మున్నూరుకాపులు అన్ని రంగాల్లో ముందుండాలి

*ముధోల్, ప్రభాతవార్త :*



తానూర్ మండల కేంద్రంలో మండల మున్నూరుకాపు సంఘ సమావేశం మండల అధ్యక్షులు గార్గోట్ పోశెట్టి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్నూరుకాపు తాలూకా అధ్యక్షుడు రోళ్ల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపుల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా ఉద్యోగ వరంగా ఎదగాలని అన్నిరంగాల్లో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూవాహిని ఆధ్వర్యంలో ఘన సన్మానం

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

నిర్మల్ పట్టణంలో జరిగిన శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శోభాయాత్రను శుభప్రదం చేసినటువంటి శ్రీ ధర్మశాస్త్ర యూత్ అధ్యక్షులు పులివేలి మణికంఠని ఆదివారం హిందూవాహిని నిర్మల్ శాఖ వారు ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో హిందూవాహిని సభ్యులు సాయి, దేశ్‌పాండే, కందుల ముఖేష్, ఆకాష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలోని గదుల వద్ద శ్రమదానం

*ముధోల్, ప్రభాతవార్త :*



బాసర ఆలయ ప్రాంగణంలోని టిటిడి 100 పడకల గదుల వద్ద ఆలయ అధికారుల ఆదేశాల మేరకు కార్మికులు శ్రమదానం చేపట్టారు. పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేశారు. బాసర ఆలయానికి వచ్చివెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు ఆ పార్టీ నిర్మల్ జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలను చేపట్టి, ప్రార్థనలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారుసోదరభావంతో కలిసి మెలిసి ఉంటామని తెలిపారు.

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మెన్

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని మహాపుణ్యక్షేత్రం అయిన అడెల్లి పోచమ్మ అమ్మవారిని ఆదివారం రోజు నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మెన్ దాదన్నగారి విఠల్‌రావు దంపతులు, విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణరెడ్డి, నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీంధర్‌రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అటవీ అధికారి పిట్ల రాజశేఖర్, ఎఫ్ఆర్ఓలు శ్రీదేవి, గులాబ్, గణేష్, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రమణరావు, ధర్మకర్తలు పురుషోత్తంరావు, దేవయి శాలువతో సత్కరించిన అనంతరం అర్చకులు శ్రీనివాస్‌శర్మ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఏజెంట్ల సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్‌లో గల ఎల్ఐసి ఏజెంట్ల సంఘం అభివృద్ధి పనులకు ఆదివారం రోజు సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షులు కొటికె విఠల్ శంకుస్థాపన చేశారు. అనంతరం కార్యాలయంలో నిర్మల్ ఎల్ఐసి సంఘం అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాస్కర్‌లు మాట్లాడుతూ సెంట్రల్ జోన్‌లో ఎక్కడా కూడా ఏజెంట్లకు సంఘ భవనం లేదన్నారు. నిర్మల్‌లో ఏజెంట్ల సంఘ భవనం కొరకు నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. అలాగే కలిసికట్టుగా ఉండి సమస్యలపై పోరాడాలన్నారు. ఎల్ఐసి ఏజెంట్‌చేసిన వ్యక్తి ఎక్కడైనా బతకవచ్చన్నారు. ఎల్ఐసీ ఏజెంట్ల సంఘ భవనంలో ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో ఉండడం కలిసి వస్తుందన్నారు. అలాగే ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించుకోవడం జరుగుతుందని జాతీయ సంఘ నేతలకు వివరించడం జరిగిందన్నారు. నిర్మల్ సంఘ భవనంకు సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు కొటికె విఠల్ 1 లక్ష రూపాయల విరాళం ఇవ్వడంతో నిర్మల్ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గట్టు రాజయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి పెంచల రంగారావు, డివిజన్ కోశాధికారి గంధం వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు పోతుల రామస్వామి, నిర్మల్ ఏజెంట్ల సంఘం నాయకులు వినోద్, శ్రీనివాస్, రమేష్, గణపతి, రాజేంధర్‌రెడ్డి, రాజేశ్వర్, గంగాధర్, రాములు, జహీర్‌ఖాన్, వసంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజమోహన్‌రెడ్డి, కృష్ణ, నారాయణ, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా కానమొల్ల రాజేశ్వర్

*ముధోల్, ప్రభాతవార్త :*

భైంసా మార్కెట్ కమిటి పాలకవర్గం నియామకం జరిగింది. చైర్మెన్, వైస్ చైర్మెన్‌లతో పాటు 16 మంది డైరెక్టర్లుగా పాలకవర్గం ఏర్పడింది. ఈ పాలకవర్గంలో మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా ముధోల్ మండల కేంద్రానికి చెందిన కానమొల్ల రాజేశ్వర్(రవి) నియామకం అయ్యారు. ఈ సందర్భంగా

## భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్‌గా రాజేష్‌బాబు

భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గ నియామకం జరిగింది. లోకేశ్వరం మండలానికి చెందిన రాజేష్‌బాబు చైర్మెన్‌గా, భైంసాకు చెందిన జెకె సుదర్శన్ పాటిల్ వైస్ చైర్మెన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. చైర్మెన్, వైస్ చైర్మెన్‌లతో పాటు మరో 16 మంది డైరెక్టర్లుగా నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రఘునందన్‌రావు సంబంధిత ఉత్తర్వులను జారీచేశారు

# ప్రశాంతంగా ముగిసిన బిఎల్వి టెస్ట్

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లను(బ్యాక్లాగ్ వేకెన్సీస్) వచ్చే విద్యా సంవత్సరానికి నింపడానికి గాను నిర్వహించిన బిఎల్వి-2023 ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం రోజున ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు ఈ పరీక్ష నిర్వహించారు. విద్యార్థులు అన్ని పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవడంతో పరీక్షా కేంద్రాల వద్ద సందడి నెలకొన్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సంక్షేమ గురుకులాల రీజనల్ కోఆర్డినేటర్ పూర్తి స్థాయిలో సౌకర్యాలను పర్యవేక్షించారు. ఆదివారం రీజియన్ (ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలు) వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 9పరీక్ష కేంద్రాల్లో ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతుల్లో 3927 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 3304 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆమె తెలిపారు. 84.14 శాతం హాజరు నమోదైనట్లు ఆమె వెల్లడించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఎండలను దృష్టిలో



పెట్టుకొని ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు చల్లని నీరును అందించినట్లు ఆమె తెలిపారు. బెల్లంపల్లి బాలుర సిఓఈలో 374 మంది విద్యార్థులకు ఆను గైర్హాజరయ్యారు. అదే విధంగా బాలికల గురుకులంలో 555 మంది విద్యార్థులకు గాను 495 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్స్ ఐనాల సైదులు, సందారాజా స్వరూపలు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల్లో డిపార్మెంట్ ఆఫీసర్సగా డాక్టర్ పూర్ణిమ,రమేష్ బాబులు విధులు నిర్వర్తించారు.

# కారుకూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సమాయం అందజేత

లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ముతే శ్రీనివాస్ గత సంవత్సరం క్రితం పక్షవాతం వచ్చి కాళ్లు, చేతులు పనిచేయకుండ అయ్యాయి. వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు కూడా లేక దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న లక్షెట్టిపేట పట్టణానికి చెందిన కారుకూరి ట్రస్ట్ చైర్మన్ కారుకూరి సురేందర్(న్యాయవాది) ఆదివారం రోజు వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఐదు లేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారుకూరి ట్రస్ట్ చైర్మన్ సురేందర్, నరేందుల సురేందర్, రాచర్ల సునీల్, మోటపలుకుల కమలాకర్, కారుకూరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంతో వచ్చి మోటారు సైకిల్ ఢీకొట్టిన కారు

బెల్లంపల్లి, ప్రభాతవార్త





మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని బెల్లంపల్లి-కన్నాల జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. తాళ్ళగురిజాల ఎస్సై సురేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కాళేశ్వరం నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న ఇండికా కారు అతి వేగంగా బెల్లంపల్లి-చెంద్రాపూర్ జాతీయ రహదారిపై మండలం కన్నాల తిరుమల హిల్స్ క్రాస్ రోడ్డు వద్దకు రాగానే ముందు నుంచి వెళ్తున్న మోటారు సైకిల్‌ను ఢీకొందని ఎస్సై తెలిపారు. ఈ సంటనలో మోటారు సైకిల్ పై ప్రయాణిస్తున్న కాసిపేట మండలం వరిపేటకు చెందిన పొలవేణి రాములు, సిడం పెద్దయ్యలు తీవ్రంగా గాయపడ్డట్లు తెలిపారు. గాయపడ్డ ఇద్దరిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఉన్నత వైద్య చికిత్స కొరకు ఈ వీరిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుప త్రికి తరలించి నట్లు ఎస్సై తెలిపారు. కాగ ఈ ప్ర మాదంలో రాములు కాలు మడిమ బొక్క భాగం విరిగి పడిందన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసే నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రమాదకరంగా మూలమలుపు ఇప్పటికి ఇద్దరిని బలిగొంది. సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ పీడికి రిటైర్డ్ ఎడిషనల్ ఎస్పీ ఫిర్యాదు బెల్లంపల్లి మండలం తిరుమల హిల్స్ వెంచర్‌కు సమీపంలో జాతీయ రహదారి పై ఇల్లీగల్‌గా యూటర్న్ ఏర్పాటు చేయండతో రోడ్డ ప్రమాదాలకు దారితీస్తుంది. ఈ యూటర్న్ మూలంగా ఇప్పటికి మూడు రోడ్డు ప్రమాదాలు జరిగి ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం సాయంత్రం అటుగే వెళ్తున్న వరంగల్ సీబీసీఐడి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పులి యాల రవికుమార్ కారు నిలిపి రోడ్డు ప్రమాద బాధితులను పరా మర్శిం చారు. తిరు మల హిల్స్ జాతీయ రహ దారిపై యూటర్న్ తొలగించి సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ నేషనల్ హైవే అథారిటి ప్రాజెక్టు డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇల్లీగల్‌గా రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్వాలాభం



కొరకు నేషనల్ హైవే అథారిటి అధికారులు మైవే సర్వీస్ రోడ్డు వేయకుండా ఇల్లీగల్‌గా యూటర్న్ రోడ్డు తీశారని తెలిపారు. ఇప్పటికి ఈ యూటర్న్ వమూలంగా మూడు రోడ్డు ప్రమాదాలు జరిగి ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా మరో ముగ్గరు తీవ్రంగా గాయపడ్డారని ఇందుకు జాతీయ రహదారుల సంస్థ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదల్లో మృతి చెందిన కుటుంబాలకు క్షతగాత్రులై కాళ్లు కోల్పోయని వారికి పది లక్షల రూపాయలు చెల్లించాలని రవికుమార్ డిమండ్ చేశారు. యూటర్న్ ఏర్పాటు చేసి సర్వీస్ రోడ్డు వేయని అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రమాదాలకు వారిని బాద్యులను చేస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆయన పోలీస్ అధికారులను కోరారు.

# మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన పలు కుటుంబాలను ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య,ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రెడ్డి,సర్పంచులు మాద కొండల్‌రెడ్డి, విజేందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి,ఎంపీటీసీ కొత్తిరెడ్డి,ప్రేమలత, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు కనకయ్య, నాయకులు బూర్ల సత్యనారాయణ,మాజీ ఎంపీపీ కళ్లెం లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, రాజకొమురయ్య,పున్నం కవ్వంపల్లి అనిల్, సమ్మయ్య, న్యాతరి పోచయ్య,యూత్ మండలాధ్యక్షుడు కప్పల ప్రవీణ్‌తో పాటు పలువురు ఉన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గాయాల పాలైన గీత కార్మికుడు

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన అరెల్లి రమేష్‌గౌడ్(40) ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి ప్రక్కటెముకలు విరిగి తీవ్ర గాయాల పాలైనాడని తోటి గీత కార్మికులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్‌గౌడ్ కుటుంబం కల్లు గీస్తే వచ్చే ఆదాయంపైనే ఆధారపడి ఉందని, కావున ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తోటి గీత కార్మికులు కోరుతున్నారు.

## బావి నీటిలో మునిగి బాలుడు మృతి

జన్నారం, ప్రభాతవార్త



జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామానికి చెందిన బాలుడు బావినీటిలో మునిగి మృతి చెందాడని రెండో ఎస్ఐ తానాజీ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎం.గోపాల్ కుమారుడు మౌర్య తేజ (14) ఆదివారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి శివారులో ఉన్న బావిలో ఈత కోసం వెళ్ళాడు. అయితే బాలుడు ప్రమాదవశాత్తు బావి నీటిలో మునిగి మృతి చెందాడని అన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలం పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ అరుణారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

## ఎన్‌హెచ్ 63 బాధితులకు న్యాయం చేయాలి

హాజీపూర్, ప్రభాతవార్త



నేషనల్ హైవే(ఎన్‌హెచ్)63లో భూములను రోడ్డుకి ఇరువైపుల సమానంగా సేకరించాలని, భూములు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని, లక్షెట్టిపేటలో బైపాస్ దారి ఏర్పాటు చేయాలని, హాజీపూర్ మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ పుస్కూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఆదివారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందిస్తూ న్యాం చేస్తామని తెలిపానట్లు బాధితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లగిశెట్టి రాజన్న, మోటపలుకుల తిరుపతి, కందుల రమేష్, మోటపలుకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడి ఆధ్వర్యంలో 100 మందికి తోఫా

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే రంజాన్(తోఫా) కానుకలను ఆదివారం రోజున బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ చేతుల మీదుగా అందించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశానుసారం ఆర్కేవన్, బి జోన్ ఏరాయా జామియా మసీదులో 100 మందికి తోఫా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, రేవెల్లి ఓదేలు,సీనియర్ నాయకులు గోపు రాజం, యువజన విభాగం నాయకులు సత్యపాల్ తదిరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి హయాంలోనే తెలంగాణలోని మైనార్టీలు అభివృద్ధి చెందుతున్నారని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సాలం, మాజీ వార్డు సభ్యులు షబ్బీర్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని బజార్ వాడి,సందీప్‌నగర్ కాలనీలో రంజాన్ తోఫా (బట్టలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి అహ్మద్, ఎండి తాజ్, నజీర్, ఎండి ఇమ్రాన్, షాహిద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పీఆర్సీ అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలి

జగిత్యాల బ్యూరో్,ప్రభాతవార్త :

నూతన పీఆర్సీ అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజోజీ భూమయ్య ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం



జిల్లా కేంద్రంలో ఎస్టీయూ భవన్లో జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్ అధ్యక్షతన ఎస్టీయూ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాజోజీ భూమయ్య మాట్లాడుతూ పాత పీఆర్సీ గడువు ఈ ఏడాది జూన్‌తో ముగియనుంది అని,జూలై 1 నుంచి కొత్త పీఆర్సీ అమలుకు నేటికి కమిటీ నియమించకపోవడం సరికాదన్నారు.ఉపాధ్యాయులకు రావాల్సిన 33 నెల ఏరియర్స్ నేటికీ అందించకపోవడం,నెల నెలా జీతం కోసం ప్రతినెలా 15 తారీఖు వరకు ఎదురు చూడడం దారుణమన్నారు.వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరణకు చర్యలు తీసుకొని ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించుకోవాలని కోరారు.వేసవి సెలవుల్లోనే పదోన్నతులు,బదిలీల ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రేడ్-2 పండితులు పిఈటీలు పదోన్నతులకు న్యాయపరమైన చిక్కులు తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు.ఎస్‌జిటిలకు ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నతులు కల్పిస్తామని చెప్పిన హామీలను పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్,జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్,వివిధ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాలెపు శివరామకృష్ణ,గుండెల నరేష్,బండి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ గోదావరినదిలో మునిగి బాలుడి మృతి

ధర్మపురి, ప్రభాతవార్త :



గోదావరి స్నానానికి కుటుంబ సభ్యులతో వచ్చిన ఓ బాలుడు ప్రమాదవశాత్తూ నదిలో మునిగి మరణించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఆముదాపూర్ గ్రామానికి చెందిన చెన్నూరి కార్తీక్ తన తల్లితో కలిసి ధర్మపురి క్షేత్రానికి వచ్చాడు. గోదావరిలో స్నానం చేస్తూ లోతు ప్రాంతానికి వెళ్లడంతో ప్రమాదవశాత్తూ నదిలో మునిగి మరణించాడు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి మృతుని తల్లి గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చందుర్తిలో ఉచిత వైద్య శిబిరం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో సిరిసిల్లకు చెందిన శిరీష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు శిరీష ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉచిత పరీక్ష నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు పులి సత్యంగౌడ్, పొంచెట్టి శంకర్, హన్మయ్యచారి, డాక్టర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు టిఎస్ సిపిఎస్ఇయు ఆధ్వర్యంలో నిరసన

### అంబేద్కర్ విగ్రహానికి వినతి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టిఎస్ సిపిఎస్ ఇయు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నిరసన చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యా యులు జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ నుంచి తహశీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి,అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సామాజిక భద్రత పాత పెన్షన్ అమలు చేయాలని అన్నారు.

అంబేద్కర్‌ను వేడుకున్న ఉద్యోగులు....

దూరదృష్టితో మీరు రచించిన భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 309 ద్వారా రాష్ట్ర



ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్లు రాష్ట్ర పరిధిలోనే ఉండాలి కానీ దీన్ని కాలరాస్తు ఉద్యోగి సామాజిక భద్రత పిఎఫ్ఆర్‌డిఏ చట్టం ద్వారా షేర్ మార్కెట్ పాలు అవుతోంది.సీపీఆర్ విధానం ఆర్టికల్ 14కు విరుద్ధం ఒకే స్థాయిలో పనిచేస్తున్న ఉద్యో గులకు సమాన సామాజిక భద్రత లేక పోవడం, వాటి ప్రభుత్వాలు తెచ్చిన పిఈఆర్‌డిఏ చట్టంను రద్దు చేసేలా,మాకు సామాజిక భద్రతను,పెన్షన్ లేకుండా చేస్తున్న కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి,మా రాష్ట్ర ప్రభుత్వం మాకు పాత పెన్షన్ అమలు జరిపేలా ప్రభుత్వాల యొక్క మనస్సు మార్చి మా యొక్క ఆకాంక్షను నెరవేర్చాలని అంబేద్కర్‌ను వేడు కున్నారు. ఉపాధ్యాయులకు టిఎస్టీవో నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ ఇయు రాష్ట్ర ఉపాధ్యాక్షుడు మ్యాన పవన్‌కుమార్,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గంగాధరి మహేష్,నర్ర సతీష్,జిల్లా నాయకులు మహేష్‌గౌడ్,బోగ శ్రీనివాస్,జి.గణేష్,అల్లే రాజేంద ర్,అరికె రవికుమార్, బి.ఆంజనేయులు, గాదె వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడి విరాళం - దేవాలయ నిర్మాణం

### రూ.5 లక్షల వ్యయంతో కాళభైరవుడి ఆలయ నిర్మాణం కొద్దిరోజుల్లో ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి పుణ్యక్షేత్రంలోని ఇసుస్తంభం సమీపాన కాళభైరవుడి విగ్రహం ఉండగా మంచిర్యాలలో స్థిరపడిన ధర్మపురికి చెందిన ఓ పిల్లల వైద్యుడి విరాళం రూ.5 లక్షలతో నూతన దేవాలయం నిర్మించగా కాళభైరవుడికి ఆదరణ లభించి నట్లయింది. వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక ఇసుక స్తంభం సమీపాన మంటపం పక్కన దశాబ్దాల కాలం నుండి కాళభైరవుడి విగ్రహం ఉన్నప్పటికీ ఆదరణ లేకపోవడంతో స్థానిక భక్తులకు సైతం చాలామందికి కాళభైరవుడి విగ్రహం ఉన్న విషయం తెలియకుండా పోయింది. కాగా కాళభైరవుడికి ఆదరణ తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న భక్తుల సాయాన్ని కోరాలనుకున్నాడు. మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రామన్న సంప్రదించగా మంత్రి సూచనల మేరకు దేవాలయ నిర్మాణం కోసం విరాళాల సేకరించడం కోసం ముందుకు వెళ్లారు. కాగా ధర్మపురికి చెందిన గోలి పూర్ణచందర్ పిల్లల వైద్య నిపుణులుగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థిరపడ్డారు. గత పదిహేను సంవత్సరాల నుండి శ్రీహర్షిత్ ఆసుపత్రి పేరుతో గత పదిహేను సంవత్సరాల నుండి వైద్య సేవలు అందిస్తున్నారు. విరాళాల సేకరణలో భాగంగా గత రెండు నెలల క్రితం ఇందారపు రామన్న ధర్మకర్తల సభ్యులతో కలిసి సదరు వైద్యుడు పూర్ణచందర్‌ను సంప్రదించి కాళభైరవుడి దేవాలయ నిర్మాణం గురించి వివరించి వీలైతే కొంతసాయం అందించాలని కోరారు. సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యుడికి వివరించారు. దాంతో వైద్యుడు పూర్ణచందర్ మంచిర్యాలలో వైద్యుడిగా మంచి గుర్తింపు లభించగా తరచుగా కొందరు పేదలకు సాయం చేస్తుంటారు. స్వంత ఊరికి ఏదైనా మంచి చేయాలనే ఉద్దేశ్యంతో తన తండ్రి గోలి రాంకిషన్ సూచనలతో దేవాలయానికి అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వైద్యుడి విరాళంతో రామన్న గత రెండు నెలల





క్రితం పనులు ప్రారంభించగా, కొద్దిరోజుల క్రితం దేవాలయ నిర్మాణం పూర్తయింది. దేవాలయ నిర్మాణంతో కాళభైరవుడికి ఆదరణ లభించినట్లయిందని స్థానిక భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే దేవాలయ నిర్మాణం కోసం విరాళం అందించిన వైద్యుడు పూర్ణచందర్‌తో పాటు తన భార్య శ్రీలతను స్థానికులు అభినందిస్తున్నారు. కొద్దిరోజుల్లో వైద్యుడు పూర్ణచందర్ కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా నూతన దేవాలయాన్ని ప్రారంభిస్తారని దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న తెలిపారు.

## నూతన పీఆర్సీ అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలి

### ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూమయ్య

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నూతన పీఆర్సీ అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడు రాజోజీ భూమ య్య ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఎస్టీయూ భవన్లో జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్ అధ్యక్షతన ఎస్టీయూ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాజోజీ భూమయ్య మాట్లాడుతూ పాత పీఆర్సీ గడువు ఈ ఏడాది జూన్‌తో ముగియనుంది అని,జూలై 1 నుంచి కొత్త పీఆర్సీ అమలుకు నేటికి కమిటీ నియమించకపోవడం సరికాదన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన 33 నెల ఏరియర్స్ నేటికీ అందించకపోవడం,నెల నెలా జీతం కోసం ప్రతినెలా 15 తారీఖు వరకు ఎదురు చూడడం దారుణమన్నారు.వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరణకు చర్యలు తీసుకొని ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించుకోవాలని కోరారు.గ్రేడ్-2 పండితులు పిఈటీలు పదోన్నతులకు న్యాయపరమైన చిక్కులు తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు.ఎస్‌జిటిలకు ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నతులు కల్పిస్తామని చెప్పిన హామీలను పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్,జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్,వివిధ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాలెపు శివరామకృష్ణ,గుండెల నరేష్,బండి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై దృష్టిసారించాలి

### - ఎస్ఐ రమేష్

చందుర్తి, ప్రభాతవార్త :



గ్రామీణ యువత క్రీడలపై దృష్టిసారించాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో యునైటెడ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను విశాఖ స్టీల్ మేనేజర్ జేపీ రావు, గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం పట్ల సర్పంచ్ అంజిబాబును ఎస్ఐ అభినందించారు. ఈ క్రీడల్లో 40 జట్లు పాల్గొన్నాయి. మొదటిరోజు మూడపల్లి-మర్రిపల్లి జట్లు తలపడ్డాయి. క్రీడల్లో గెలుపొందిన మొదటి జట్టుకు 40 వేలు, ద్వితీయ జట్టుకు 20 వేలు బహుమతులు ప్రదానం చేస్తామని సర్పంచ్ అంజిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, నాయకులు బైరగోని రమేష్, పట్టిమల్ల రవి, మల్లారెడ్డి, నీరటి శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అందరికీ వైద్యం, ఆరోగ్యం వైపు అందేలా అడుగులేస్తున్న ఆయుష్మాన్

*గుండాల ప్రభాతవార్త :*

అన్ని రకాల వ్యాధులను సత్వరమే చికిత్సలు లభిస్తాయని వైద్యాధికారులు భావిస్తున్నారు. సంబంధిత కేంద్రాలకు వచ్చే వారి ఆరోగ్య సమగ్ర సమాచారం ప్రతి రోజు అన్లైన్‌లో పొందుపరచనున్నారు. దీంతో ప్రభుత్వ ఔషధాల బడ్జెట్‌ను రూపొందించడం సులభతరం కానుంది. ఆరోగ్యశ్రీ నుంచి ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్(ఏబీపీ ఎంజే ఏవై)గా మారిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లోని ఆసుపత్రులే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలు, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పల్లెదవాఖానాలుగా అవతరించాయి. వివిధ రకాల రుగ్మతల బాధితులకు అందించే వైద్య సేవలు ప్రతిబింబించేలా ఆరు లోగోలతో గీసిన బొమ్మలు ప్రభుత్వ ఆశయాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 పిహెచ్‌సిలు, 35 పల్లె దవాఖానాలు ఉండగా 207 మంది ఏఎన్ఎం, 702 ఆశ వర్కర్లు, అదే సూర్యపేట జిల్లాలో 26 పిహెచ్‌సిలు, 84 పల్లె దవాఖానలు ఉండగా 494 మంది ఏఎన్ఎంలు, 1051 ఆశ వర్కర్స్, అదే నల్లగొండ జిల్లాలో 32 పిహెచ్‌సిలు, 95 పల్లె దవాఖానాలు, 560 ఏఎన్ఏంలు, 1550 మంది ఆశ వర్కర్స్ విధులు నిర్వహిస్తున్నట్లు అధికారులు లెక్కలు వెల్లడించారు. మాతాశిశు ఆరోగ్యంపై టెలి కన్సల్టేషన్ ప్రతిబింబేచేలా బొమ్మలను గిసారు. దవాఖానాలో తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో ఆయా కేంద్రాల పేరుతో పాటు గ్రామీణులను ఆకట్టుకునేలా ఆరు లోగోలతో గీసిన బొమ్మలు ఆసుపత్రుల ముందు దర్శనమిస్తున్నాయి. నూతనంగా రంగులు అద్దిన అంనతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా అందరికీ ఆరోగ్యం, క్షేమం అనే ఉద్దేశంతో లోగోలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఉమ్మడి జిల్లాలో వేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్య వివరాలు సేకరించడంతోపాటు ఆరోగ్యం భద్రతపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సమస్యలు తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం పేరుతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముందుకు కదులుతుంది. వాస్తవంగా గు ం డాల మండలంలో సుమా రుగా 30వేలకు పై చిలుక జనాభా ఉన్నప్పటికీ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏళ్ల తరబడి కీలకమైన పోస్టులన్నీ ఖాళీ కుర్చీలతోనే దర్శ నమిస్తున్నాయి. ఇటీవల స్థానిక పిహెచ్‌సిని ఆరోగ్యం మహిళా కేంద్రంగా ఏర్పాటు చేసి మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పిహెచ్‌సిలో నెలకొన్న సిబ్బంది కొరతను తక్షణమే పరష్కరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఏమేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.




# వాడీ వేడీగా మండల సర్వసభ్య సమావేశం

## సమయపాలన పాటించని అధికారులు.. మిషన్ భగీరథ నీరు అందడంలేదంటూ ఆందోళన..

*డిండి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త*

మూడు మాసాలకొకమారు జరిగే మండల సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు తమ సమస్యలపై అధికారులను నిలదీశారు. ఆదివారం ఎంపిపి మాధవరం సునీత జనార్ధన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లోని సమస్యలను ఏకరువు పెట్టారు. అధికారులు సమయ పాలన పాటించడంలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న, ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణలు మాట్లాడుతూ మండలకేంద్రంలో మిషన్ భగీరథ ద్వారా మంచినీరు సరిపడా రావడంలేదని, వచ్చినా అందులో ఒండ్రు కలిసి వస్తున్నదని, వేసవి వస్తున్న నేపథ్యంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో కూడా మిషన్ భగీరథ ద్వారా లీకేజిలను, మంచినీటి సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మిషన్ భగీరథ గ్రిడ్ ఎఇ నరేష్ సమాధానమిస్తూ పైపులైన్లలో ఎక్కడైనా లీకేజిలు ఉంటే సరిచేస్తామని, మంచినీటికి ఇబ్బంది రాకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాధవరం దేవేందర్‌రావు మాట్లాడుతూ రానున్న వేసవిలో గ్రామాల్లో నీటి సమస్య రాకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను కోరారు. అధ్యక్షతన వహించిన ఎంపిపి మాధవరం సునీతాజనార్ధన్‌రావు మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లోవున్న సమస్యలను పరిష్కరించాలని, అధికారులు ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ గిరిబాబు, ఇన్‌చార్జి ఎంపిఓ శ్రావణ్‌కుమార్, ఎంఈఓ సౌమ్యానాయక్, వ్యవసాయాధికారి హేమలత, ఎపిఎం నాగలీల, పిఆర్ ఎఈ విజయ్‌కుమార్, మిషన్ భగీరథ ఎఈలు వెటర్నరి డాక్టర్ వెంకటేష్, మండల వైద్యాధికారిణి శైలి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## నేషనల్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన పంజాల శివమణి

*బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన పంజాల శివమని ఆర్గనైజ్ బై స్టూడెంట్స్ ఒలంపిక్ అసోసియేషన్ ఢిల్లీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన తొమ్మిదవ స్టూడెంట్స్ ఒలంపిక్ నేషనల్ గేమ్స్ 2022-23లో పాల్గొని రన్నింగ్‌లో ఫస్ట్ ప్రైజ్ గోల్డ్ మెడల్ సాధించినట్లు శివమని తండ్రి పంజాల ఆంజనేయులు తెలిపారు. శివమణి ఘట్కేసార్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 9వ రతగి చదువుతున్నాడు. ఢిల్లీలో జరిగిన పోటీల్లో 27 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు 200 మీటర్ల పందెంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. శివమని గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తల్లిదండ్రులు పంజాల కవిత-ఆంజనేయులుతో పాటు పాఠశాల ప్రిన్సిపల్ రాధికారెడ్డి, కొండమడుగు సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు అభినందనలు తెలిపారు.




## శ్రీ లక్ష్మీనరసింహాస్వామి లక్ష పుష్పార్చన

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి ఆలయ అర్చకులు లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయల అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి హటావో దేశ్ కో బచావో

*తిరుమలగిరి 16 ప్రభాతవార్త*



సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ఆదివారం తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో కామ్రేడ్ పోరేల్ల దాసు ఇంటి నుండి ప్రారంభించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్ పార్టీ జెండా ఎగురవేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూల దండలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగానికి దేశ సమైక్యత సమగ్రతలకు లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలకు ప్రభుత్వ రంగ సంస్థ విధ్వంసానికి బిజెపి ప్రభుత్వం పాల్పడుతున్నందున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని ప్రజా చైతన్య యాత్ర సాగిస్తున్నామని చెప్పారు. ప్రమాదకర ఫాసిస్టు నిరంకుశ హిట్లర్ పాలనను అందిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో ఓడించి వామపక్ష ప్రగతిశీల లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మూరగుండ్ల లక్ష్మయ్య, పూలే అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ప్రభాకర్, తిపిరాల శ్రీకాంత్, ఎండి.ఇక్బాల్, రాజారాం, పున్నయ్య, లింగయ్య, రాంమూర్తి, పత్తేపురం యాదగిరి, మహిళ సంఘం జిల్లా నాయకురాలు ఎండి.షాహిదా, అశోక్, సైదులు, మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జె.పి.హాస్పిటల్ ఫీర్జాదిగూడ వారి సౌజన్యంతో ఆదివారం నిర్వహింన ఉత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జనరల్, ఆర్థో, న్యూరో వైద్యులు పరీక్షలు నిర్వహించారు. జెపి హాస్పిటల్ ఎండి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కుర్రారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందని గ్రామస్తులు భారీగా తరలివచ్చి పరీక్షలు చేయించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాల గ్రామ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, కుర్రారం ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, వైద్యులు డాక్టర్ అంకుష్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ మన్మోహన్ గౌడ్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి, గ్రామస్తులు జూకంటి బాలస్వామి, రేకులపల్లి మల్లారెడ్డి, పెంటపర్తి రవీందర్‌రెడ్డి, మౌనేందర్ రెడ్డి, నవోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.